కర్నూలు । నంద్యాల
వార్త
18 జూన్, 2024 మంగళవారం పేజీలు 4

## జంగం మహేశ్వర సంక్షేమ సంఘ నూతన కమిటీ మొదటి కార్యవర్గ సమావేశం



**కర్నూలు విద్య, జూన్ 17, ప్రభాతవార్త:** ఓంకారేశ్వర దేవాలయం నందు జంగం మహేశ్వర సంక్షేమ సంఘం నూతన కమిటీ మొట్ట మొదటి కార్యవర్గ సమావేశం సంఘం అధ్యక్షుడు ఆర్ మల్లేశ్వరయ్య అధ్వర్యంలో నిర్వహించారు. ఈసందర్భంగా సంఘం యొక్క అభివృద్ధి కార్యక్రమాల గురించి కార్యవర్గ సభ్యులు తగు సూచనలు సలహాలు ఇవ్వడం జరిగింది. ఇందులో భాగంగా జంగం మహేశ్వర సంక్షేమ సంఘం యొక్క కమ్యూనిటీ హాల్ స్థల సేకరణ గురించి దాని నిర్మాణ వ్యయం గురించి, బీద విద్యార్థుల సహాయ సహకారాల గురించి సంఘం యొక్క గుర్తింపునకు సహాయ సహకారాల గురించి పలు రకాలుగా ఎలాంటి చర్యలు తీసుకోవాలి, ఎలాంటి ఇబ్బందులున్నాయి వాటిని ఎలా తొలగించుకోవాలి వంటి విషయాల గురించి చర్చించడం జరిగింది. సమావేశంలో అసోసియేట్ ప్రసిడెంట్ యు ఎం రుద్రయ్య, కోశాధికారి మంజునాథ్, న్యాయ సలహాదారు విశ్వనాథశాస్త్రి, ఉపాధ్యక్షులు ఎం విరూపాక్షయ్య, అర్గనైజింగ్ సెక్రెటరీ ఆర్ శివకుమార్, జిల్లా సంఘం గౌరవ సభ్యులు మల్లిఖార్జునయ్య తదితరులు పాల్గొన్నారు.



## నీటి తిమింగలాలు..!

- మామూళ్ల మత్తులో అధికారులు
- ప్రభుత్వ ఆదాయానికి గండి
- పైస్థాయి అధికారులు పరిశీలనలో విఫలం

**ఆదోని, జూన్ 17, ప్రభాతవార్త :** రెండవ ముంబైగా పేరుగాంచిన ఆదోని పట్టణంలో రెండున్నర లక్షల పైచిలుకు ఓటర్లు ఉన్నారు. అయితే ఆదోని నియోజక వర్గంలో నీటి సమస్య రోజురోజుకు అధికమవుతుంది. ఆదోని పట్టణ ప్రజల దాహార్తి తీర్చడంలో మున్సిపల్ అధికారులు విఫలం చెందారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. పట్టణంలోని కొన్ని కాలనీల్లో నీటి సమస్య ఉన్నచోట మున్సిపల్ అధికారులు ట్యాంకర్ల ద్వారా నీటిని సరఫరా చేసి ప్రజల దాహం తీరుస్తున్నారు. బయటి వ్యక్తులు కొంద రైతే మున్సిపాలిటీకి రుసుం చెల్లించి నీటిని సరఫరా చేయించుకుంటున్నారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం మున్సిపాలిటీ నుంచి నీరు తరలించాలంటే మున్సిపాలిటీలో పన్ను చెల్లించి నీటిని తరలించాల్సి ఉంటుంది. కానీ కొందరు నీటి ట్యాంకర్ ట్రాక్టర్ల యజమానులు ఒక రుసుం చెల్లించి 3,4ట్రాక్టర్ల నీటిని తరలి స్తున్నారన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఒక ట్యాంకర్‌కు మాత్రమే పన్ను చెల్లించి మిగతా వాటికి పన్ను చెల్లించకుండ కింది స్థాయి అధికారులకు కాస్తో, పుస్తో ముడుపులు చెల్లించి నీటిని తరలిస్తున్నట్లు సమాచారం. ఈ విధంగా చేయడం వల్ల మున్సిపాలిటీ ఆదాయానికి గండి పడుతుందని ప్రజా సంఘాల నాయకులు, ప్రజానీకం ఆరోపిస్తున్నారు. పర్యవేక్షించాల్సిన పైస్థాయి అధికారులు పరిశీలనలో పూర్తిగా విఫలం చెందారని ప్రజలు మండిపడుతున్నారు. అయితే...

2లో

## మేయర్‌పై.. అవిశ్వాస తీర్మానమా..?

- కర్నూలు మున్సిపల్ కార్పొరేషన్‌పై జెండా.. పాతనున్న తెలుగుదేశం పార్టీ
- వైఎస్‌ఆర్సిపి నుంచి అధికారం లాక్కునేందుకు ప్రయత్నాలు
- ఇప్పటికే 16కు చేరిన టిడిపి బలం
- మరికొందరు జంపు జిలానిలు సిద్ధం
- అవిశ్వాసానికి ఉన్న గడువుపై అసెంబ్లీలో తీర్మానం చేసే అవకాశం






కర్నూలు నగర ప్రథమ పౌరుడుపై అవిశ్వాస తీర్మానం పెడుతున్నారా..? అనే విషయం హాట్ టాపిక్ గా మారింది. అవును అనే సమాధానంపై స్పష్టత లేనప్పటికీ... జరుగుతున్న పరిణామాలు మాత్రం ఆ విషయానికి బలం చేకూర్చుతున్నాయి. ఇప్పటికే కార్పొరేటర్ల పార్టీ మార్పులు ప్రారంభమయ్యాయి. మరిన్ని మార్పులకు రంగం సిద్ధమైంది. దీంతో కర్నూలు నగర మేయర్ బివై రామయ్యను ఆ పదవి నుంచి దించేందుకు రాజకీయ ఎత్తుగడలు ప్రారంభమయ్యాయని తెలుస్తోంది. నూతన మేయర్ ఎవరనే విషయం కూడా మంత్రి టీజీ.భరత్ వద్ద ఉన్నట్లు సమాచారం. కర్నూలు మున్సిపల్ కార్పొరేషన్‌లో రాజకీయ రంగులు మారే వ్యవహారం తీవ్ర ఆసక్తికరంగా ఉంటుందనడంలో సందేహం లేదు.

**కర్నూలు, జూన్ 17, ప్రభాతవార్త :**

కర్నూలు మున్సిపల్ కార్పొరేషన్‌కు ప్రస్తుతం వైఎస్సార్సీపీ నేత బి వై రామయ్య మేయర్‌గా ఉన్నాడు. రాష్ట్రంలో వైఎస్‌ఆర్సిపి పార్టీ అధికారంలో ఉన్న సమయంలో జరిగిన మున్సిపల్ ఎన్నికల్లో ఆ పార్టీకి సంబంధించిన వారు ఎక్కువ మంది గెలవడంతో మేయర్ పదవి వారికే వచ్చింది. అయితే తాజా సార్వత్రిక ఎన్నికలలో వైఎస్‌ఆర్సిపి ఓటమిపాలై తెలుగుదేశం పార్టీ అధికార పగ్గాలు చేపట్టింది. దీంతో మరో ఐదేళ్లపాటు వైయస్సార్ సిపి నాయకులు అధికారానికి దూరంగా ఉండాల్సిందే. దీంతో చాలామంది నాయకులు పార్టీ మారేందుకు ఆసక్తి కనబరుస్తారు. అదే క్రమంలో కార్పొరేటర్లను పార్టీలు మార్పించి మేయర్ స్థానం పొందేందుకు అధికార పార్టీ సైతం ప్రయత్నాలు చేయడం సహజం. ఈ పరిస్థితి కర్నూలు నగరానికి మాత్రమే కాక రాష్ట్రంలోని పలు మున్సిపల్ కార్పొరేషన్లలో ఉంది. ఈ మధ్యకాలంలో విశాఖలో సైతం కార్పొరేటర్లు కండువాలు మార్చే పనిలో ఉన్నట్లు చర్చి జరిగింది. ఆ విషయంపై వైయస్సార్సీపి కీలక నేత ఒకరు తాజాగా ప్రకటన చేయడం తెలిసింది. తమ కార్పొరేటర్లను లాక్కునేందుకు టిడిపి ప్రయత్నిస్తుందని చెప్పారు. ఈ విధంగా ఎక్కడికక్కడ అధికార మార్పు కోసం రెండు పార్టీలు పోటీ పడుతున్నాయి. అయితే మేయర్ పై అవిశ్వాస తీర్మానం పెట్టాలంటే నాలుగు సంవత్సరాల పాలన పూర్తయి ఉండాలని గతంలో తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉన్నప్పుడు నిబంధన పెట్టింది. నిబంధనల మేరకు కర్నూలు నగర మేయర్‌కు వచ్చే సంవత్సరం మార్చి 18వ తేదీకి నాలుగు సంవత్సరాలు పూర్తవుతాయి. దీంతో అప్పటివరకు ఆయనపై అవిశ్వాస తీర్మానం పెట్టే అవకాశం లేదు. అయితే ఇదే పరిస్థితి మరికొన్ని మున్సిపల్ కార్పొరేషన్‌లో సైతం ఉండడంతో... తాజా అధికార పార్టీ అసెంబ్లీలో నిబంధన మార్పుకు సంబంధించి బిల్లు పెట్టే ప్రయత్నంలో ఉన్నట్లు విశ్వసనీయ సమాచారం. ఆ బిల్లులో అవిశ్వాస తీర్మానానికి ఉన్న గడువును తగ్గిస్తారని... దాంతో అవిశ్వాస తీర్మానాలు జరుగుతాయని కొందరు తెలుగుదేశం పార్టీ నాయకులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

• వివరాలు 2లో

## దోచుకో.. దాచుకో..?

- రైతులు నిలువు దోపిడీ..
- ధరలు నియంత్రించడంలో అధికారులు విఫలం..
- దేశానికి వెన్నముక రైతు ఆ రైతన్నను అడుగడుగునా మోసం చేస్తున్న దళారులు
- చరిత్రలో రైతును మోసం చేసిన దాఖలాలు ఉన్నాయి తప్ప రైతన్న ఎవరిని మోసం చేయడు..

**వాతావరణాన్ని నమ్ముకుని రూ.లక్షలు పంట దిగుబడి కోసం అప్పు చేసి పెట్టుబడి పెడుతున్నారు. పంట దిగుబడి బాగా రావాలనే ఉద్దేశ్యంతో నాణ్యమైన విత్తనాలను కొనుగోలు చేస్తే పంట దిగుబడి బాగా వస్తుందని రైతన్న ఎంత ఖర్చు అయినా పర్లేదని వెనుకడుగు వేయకుండ విత్తనాలను కొనుగోలు చేస్తున్నారు. దానిని ఆసరాగా చేసుకున్న కొందరు విత్తనాల వ్యాపారస్తులు మార్కెట్‌లో బాగా పేరుగాంచిన నాలుగైదు రకాల వెరైటీ విత్తనాలను అధిక ధరలకు విక్రయిస్తూ సొమ్ము చేసుకుంటున్నారు.**



**ఆదోని, జూన్ 17, ప్రభాతవార్త** మార్కెట్‌లో పేరుగాంచిన విత్తనాలను రైతు కొనుగోలు కోసం విత్తనాల వ్యాపారస్తులని సంప్రదిస్తే ముందుగా ఆ విత్తనాలు లేవు అని సాకులు చెప్పి తీరా అవే కావాలంటే వేరే చోటు ఉన్నాయి నీకు తెప్పించి ఇస్తానని వాటికి ఎటువంటి బిల్లులు ఇవ్వరని అధిక ధరలకు విక్రయించి సొమ్ము చేసుకుంటున్నారు. ఈ విధంగా రైతన్నను వ్యాపారస్తులు అడుగడుగునా ముంచేస్తున్నారు. ఈ ధరలు నియంత్రించి అడ్డుకట్ట వేయాల్సిన వ్యవసాయ అధికారులు మాత్రం చూసిచూడనట్లుగా వ్యవహరిస్తున్నారని రైతుల నుంచి ఆరోపణలు వినిపిస్తున్నాయి. విత్తనాలు వ్యాపారస్తులు అధికారులు అధిక ధరలకు విక్రయిస్తున్నా వ్యవసాయ అధికారులు ధరలను ఎందుకు నియంత్రించటంలేదని, లేక వ్యవసాయ అధికారులు, వ్యాపారస్తులు సిండికేట్‌గా మారారా అని రైతన్నలు ప్రశ్నిస్తున్నారు. ఏదేమైనప్పటికీ రైతన్నలను అడుగడుగునా మోసం చేస్తూ వ్యాపారస్తుల వ్యాపారం మూడు పువ్వులు..ఆరు కాయలుగా..కొనసాగుతూ దోచుకో..దాచుకో..అన్నవిధంగా సొమ్ము చేసుకుంటున్నారని ఇటు వ్యాపారస్తులు అటు వ్యవసాయాధికారులు బాగానే ఉన్నారని వ్యవసాయం చేస్తున్న రైతన్న మాత్రం అప్పు చేసి పంటలను సాగు చేసి అప్పుల బారిన పడుతూ ఆఖరికి చావే శరణ్యం అంటూ కొందరు రైతులు ఆత్మహత్యలకు పాల్పడుతున్న సంఘటన ఆదోని నియోజకవర్గంలోని అలసందగుత్తి గ్రామంలో ఇటీవల కాలంలో చోటు చేసుకున్న సంఘటన పాఠకులకు విధితమే. గత ఏడాది రైతులు కొనుగోలు చేసిన అకీరా రేవంత్ తదితర విత్తనాలు పంట సాగు చేస్తే పంట దిగుబడి రాకపోవడంతో రైతన్నలు ఆ పత్తి మొక్కలతో విత్తనాల దుకాణాల ముందు మరియు రోడ్లపై ధర్నాలకు దిగిన సంఘటనలు లేకపోలేదు. రైతన్నలు మోసపోయి రోడ్ల మీద కొస్తే తప్ప వ్యవసాయ అధికారులు స్పందించి దుకాణాలపై దాడులు నిర్వహించి చర్యలు తీసుకోరా..అని రైతన్నలు వాపోతున్నారు.. విత్తనాల వ్యాపారస్తులు అధిక ధరలకు విక్రయించిన విషయంపై **ప్రభాతవార్త ఏడిఎ బాలవర్ధిరాజును వివరణ కోరగా..** విత్తనాలు కొనుగోలు చేసిన రైతన్నలు విత్తనాల వ్యాపారస్తులు అధిక ధరలకు విక్రయించినట్లు వ్యవసాయాధికారులకు ఫిర్యాదు చేస్తే అలాంటి దుకాణాలపై చర్యలు తీసుకుంటామని తెలిపారు.

## పెద్దాసుపత్రి.. ప్రక్షాళన..!

: రాష్ట్రవ్యాప్తంగా బోధనాస్పత్రులలో ప్రత్యేక సంస్కరణలు
: మెడికల్ కళాశాలలు, ఆసుపత్రులలో ఉన్నతాధికారుల పోస్టులకు క్యూ
: కర్నూలు జిజిహెచ్ సూపరిండెంట్ మార్పు తప్పదా..?
: ప్రిన్సిపాల్ పోస్ట్‌కు పోటీపడుతున్న సీనియర్ డాక్టర్లు




కర్నూలు సర్వజన వైద్యశాల ప్రక్షాళనకు సమయం ఆసన్నమైనట్లు తెలుస్తోంది. వైయస్సార్సీపి పరిపాలనలో చాలా విషయాలు నిబంధనలకు విరుద్ధంగా జరిగాయన్న ఆరోపణలు ఉన్న నేపథ్యంలో.. ఆసుపత్రిలో మార్పులు చేర్పులు చేసేందుకు ప్రభుత్వ పెద్దలు సిద్ధమైనట్లు సమాచారం. కొన్ని కీలక పదవులలో ఉన్న వారిని మార్చే యోచన ఉంది. అందులో ప్రధానంగా ఆసుపత్రి సూపరింటెండెంట్ పదవికి, మెడికల్ కళాశాల ప్రిన్సిపల్ పదవికి పలువురు సీనియర్ డాక్టర్లు పోటీ పడుతు న్నట్లు తెలుస్తోంది. ఇప్పటికే ర్త్రాష వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సత్య కుమార్ సన్నిహితు లను కలిసి సూపరింటెండెంట్ పదవి కోసం ప్రయత్నాలు చేస్తున్నట్లు విశ్వసనీయ సమాచారం. అదే క్రమంలో ఆసుపత్రిలో మరికొన్ని మార్పులు చేయనున్నట్లు తెలుస్తోంది. ఏది ఏమైనా పెద్దాసుపత్రి ప్రక్షాళనకు సమయం ఆసన్నమైందన్న చర్చ ఊపందుకుంది.

**కర్నూలు, జూన్ 17, ప్రభాతవార్త :** కర్నూలు గవర్నమెంట్ జనరల్ ఆసుపత్రికి ప్రత్యేక బ్రాండ్ ఉంది. ముఖ్యంగా ఆసుపత్రి అనుబంధంగా ఉన్న మెడికల్ కాలేజీకి అంతర్జాతీయ ఖ్యాతి ఉందనడంలో అతిశయోక్తి లేదు. అలాంటి కర్నూలు మెడికల్ కళాశాల, బోధన ఆస్పత్రిలలో చాలా మార్పులు చేసేందుకు ప్రభుత్వ పెద్దలు సిద్ధమవుతున్నట్లు తెలుస్తోంది. అయితే తాజా ప్రభుత్వ పెద్దలు ఒక్క కర్నూలు జనరల్ ఆస్పత్రి పైనే దృష్టి పెట్టడం లేదు. రాష్ట్రంలోని అన్ని బోధన ఆసుపత్రుల పై దృష్టి సారించారు. గత ప్రభుత్వంలో అక్కడ జరిగిన లోటుపాట్లను వెలికి తీసే పని కూడా చేసే అవకాశం ఉంది. అయితే ప్రస్తుతానికి ఆయా ఆసుపత్రులలో, కళాశాలలలో ఉన్న కీలకమైన పదవుల కోసం పలువురు సీనియర్ వైద్యులు ప్రయత్నాలు చేస్తున్నట్లు తెలుస్తోంది. ముఖ్యంగా ఇప్పటివరకు ఉన్న అధికారులు గత ప్రభుత్వానికి కొమ్ముకాశారనే విమర్శలున్న నేపథ్యంలో చాలా ఆసుపత్రులలో కీలక పదవులను మార్చే అవకాశం ఉంది. రాష్ట్ర బిజెపి నేత సత్య కుమార్ వైద్య ఆరోగ్యశాఖ మంత్రిగా బాధ్యతలు చేపట్టారు. అయితే ఆయన బాధ్యతలు చేపట్టక ముందే... ఆయన వద్దకు, ఆయన సన్నిహితుల వద్దకు చాలామంది సీనియర్ వైద్యులు వెళ్లినట్లు తెలుస్తోంది. హిందూపురంలో కొందరు సత్యకుమార్ సన్నిహితులతో ప్రయత్నాలు చేస్తుండగా... మరికొందరు నెల్లూరు పట్టణంలోని వెంకయ్యనాయుడు టీం ద్వారా ప్రయత్నాలు చేస్తున్నట్లు తెలుస్తోంది. మరికొందరు ప్రొద్దుటూరులోని సత్యకుమార్ బంధువుల ద్వారా పదవులు కావాలని అడుగుతున్నట్లు తెలుస్తోంది. ఏది ఏమైనా కీలకమైన పదవులు ఇంతకాలం తమకు రాలేదనే బాధ చాలా మంది సీనియర్లకు ఉంది. తాజాగా ప్రభుత్వం మారడంతో అవకాశం వచ్చినట్లు వారందరూ ఉరుకులు పరుగులు ప్రారంభించారు. ఈ క్రమంలో కర్నూలు జనరల్ ఆస్పత్రికి చెందిన కొందరు సీనియర్లు పర్యవేక్షకుడి పదవి కోసం ప్రయత్నిస్తుండగా... అనంతపురం జిల్లాకు చెందిన కొందరు కళాశాల ప్రిన్సిపల్ పోస్టుకు ప్రయత్నిస్తున్నట్లు చర్చ జరుగుతోంది. ఇదిలా ఉండగా ఆంధ్ర ప్రాంతానికి చెందిన సీనియర్ వైద్యులు రాష్ట్రంలో ఎక్కడైనా కీలక పదవులు చేసేందుకు సిద్ధమంటూ ప్రయత్నాలు సాగిస్తున్నట్లు చర్చ జరుగుతోంది. దీంతో కర్నూలు పెద్ద ఆసుపత్రి సూపరింటెండెంట్ పదవి మార్పు తధ్యమని తెలుస్తోంది.

• వివరాలు 2లో

## త్యాగానికి మారుపేరు.. బక్రీద్..!

- బక్రీద్ శుభాకాంక్షలు తెలిపిన మంత్రి ఫరూక్





**నంద్యాల, జూన్ 17, ప్రభాతవార్త ప్రతినిధిః** త్యాగ నిరతికి, అల్లాహ్‌పై విశ్వాసానికి ప్రతీకగా బక్రీద్ పండుగ (ఈద్ ఉల్ ఆదా) అని న్యాయశాఖ మరియ మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ అన్నారు. ఈసందర్భంగా స్థానిక భీమవరం రూట్‌లో ఉన్న ఈద్గాలో జరిగిన ప్రత్యేక ప్రార్థనలో మంత్రి ఎన్ఎండి ఫరూక్ పాల్గొన్నారు. ఈసందర్భంగా మంత్రి మాట్లాడుతూ స్వార్థం, అసూయ, రాగద్వేషాలు లేని త్యాగనిరతిని వ్యాపింపచేయడమే బక్రీద్ పండుగ ముఖ్య ఉద్దేశమని అని గుణాల కన్నా దాన గుణమే ఉత్తమమన్నది బక్రీద్ సారాంశం అన్నారు. ఇస్లాం ప్రవక్తల్లో ఒకరైన ఇబ్రహిం, అల్లాహ్ అజ్ఞను శిరసావహించి తన కుమారుడిని సైతం బలి ఇచ్చేందుకు సిద్దం కావడాన్ని స్మరిస్తు ప్రపంచవ్యాప్తంగా ముస్లీంలు ఈ బక్రీద్ పండుగ జరుపుకుంటున్నారని గుర్తుచేశారు. ప్రవక్తల అంచలంచలమైన భక్తి, త్యాగ నిరతికి బక్రీద్ పండుగ అద్దం పడుతుందన్నారు. జీవితంలో ఎదురయ్యే సమస్యలకు భయపడకుండా దేవుడిపై విశ్వాసంతో సన్మార్గంలో జీవనం సాగించాలని బక్రీద్ పండుగ మానవాళికి గొప్ప సందేశాన్ని ఇస్తుందన్నారు. తమకు ఉన్నదాంట్లో నుంచే ఇతరులకు పంచిపెట్టాడాన్ని మించిన దాతృత్వం మరొకటి లేదనే స్ఫూర్తిని చాటి చెబుతుందన్నారు. ప్రార్థన అనంతరం ఫరూక్ అక్కడికి వచ్చిన ముస్లీం సోదరులకు బక్రీద్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు.

## కొత్త చట్టాలపై.. పోలీసులకు అవగాహన



**నంద్యాల క్రైం, జూన్ 17, ప్రభాతవార్తః** కొత్త చట్టాలపై ట్రైనింగ్ క్లాసుల్లో చట్టాలపై అవగాహన పెంచుకోవాలని ప్రతిరోజు నిర్వహించే ట్రైనింగ్ క్లాసులకు పోలీస్ అధికారులతో పాటు కానిస్టేబుల్ వరకు హాజరయ్యే విధంగా ఎస్‌డిపిఓలు, ఇన్‌స్పెక్టర్లు చర్యలు తీసుకోవాలని జిల్లా ఎస్పీ రఘువీర్‌రెడ్డి పేర్కొన్నారు. ఆదివారం భారతీయ న్యాయ సంహిత బిఎన్ఎస్ అనేది రిపబ్లిక్ అఫ్ ఇండియాలో అధికార క్రిమినల్ కోడ్ అనే వాటిపై శిక్షణ తరగతులు జూమ్ కాన్ఫరెన్స్ ద్వారా ట్రైనింగ్ క్లాసులు ఏర్పాటు చేయడం జరిగింది. ప్రతిరోజు నిర్వహించే ట్రైనింగ్ క్లాసులకు అందరు హాజరుకావాలని ఎస్పీ అదేశించారు. ఇండియన్ పినల్‌కోడ్ స్థానంలో వచ్చిన కొత్త చట్టాల సెక్షన్ గురించి ఒక చాట్‌రూపంలో ప్రతి పోలీస స్టేషన్‌లో ఏర్పాటు చేసుకోవాలని సంబంధిత అధికారులకు సూచించారు. ట్రైనింగ్ క్లాసుల అనంతరం ప్రతిస్టేషన్ పరిధిలో పరీక్షలు నిర్వహించాలని పరీక్షల్లో మంచి మార్కులు సాధించిన వారికి బహుమతులు ఇవ్వడం జరుగుతుందన్నారు. ఈకార్యక్రమం లో అడిషనల్ ఎస్పీ అడ్మిన్ ప్రవీణ్‌కుమార్, ఎస్పీ డిఎస్పీ సంతోష్‌లు పాల్గొన్నారు.



# మేయర్‌పై.. అవిశ్వాస తీర్మానమా..?

**(మొదటి పేజీ తరువాయి ) :** కర్నూలు మున్సిపల్ కార్పొరేషన్‌లో మొత్తం 52 డివిజన్‌లు ఉన్నాయి. అందులో కర్నూలు అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలో 33 డివిజన్‌లు, కల్లూరు అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలో 16, కోడుమూరు అసెంబ్లీ నియోజకవర్గంలో మూడు డివిజన్లో ఉన్నాయి. గతంలో మున్సిపల్ ఎన్నికలు జరిగిన సమయంలో టిడిపి పార్టీ 8 డివిజన్‌లు సొంతం చేసుకోగా.. వైఎస్సార్సీపీ 43 డివిజన్‌లను సొంతం చేసుకుంది. దీంతో వైఎస్ఆర్సిపి ఎలాంటి ఆటంకాలు లేకుండా మూడు సంవత్సరాలు అధికారం చలాయించింది. అయితే మేయర్ రామయ్య పై ఆయన సొంత పార్టీ కార్పోరేటర్లే తీవ్ర సంతృప్తితో ఉన్నారు. చాలా సమావేశాల్లో మేయర్‌పై తీవ్రస్థాయిలో అసంతృప్తి వ్యక్తం చేసిన దాఖలాలు ఉన్నాయి. కొన్ని వార్డులకు సరైన నిధులు కేటాయించలేదని... ఉద్యోగుల విషయంలో ఏకపక్షంగా వ్యవహరిస్తున్నారని.. కార్పొరేటర్లకు అవకాశం ఇవ్వలేదని మేయర్‌తో ఆయన సొంత పార్టీ నేతలే వాదనకు దిగారు. ఆ క్రమంలో మేయర్ పై సొంత పార్టీలోనే వ్యతిరేకత ఉంది. దానికి తోడు తాజా ఎన్నికలలో తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రావడంతో ఉన్న కార్పొరేటర్లు అందరూ తెలుగుదేశం పార్టీ వైపు ముగ్గు చూపుతున్నారు. దీంతో అవిశ్వాస తీర్మానం పెడితే మేయర్ పదవి మార్పు తప్పదని రాజకీయ పరిశీలకులు భావిస్తున్నారు.

కర్నూలు మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో తెలుగుదేశం పార్టీకి ఎన్నికల సమయంలో వచ్చిన కార్పొరేటర్ల సంఖ్య ఇప్పుడు పెరిగింది. గతంలో కొందరు కార్పొరేటర్లు వైయస్సార్సీపి నుంచి టిడిపిలోకి మారిన సంగతి తెలిసిందే. తాజాగా తెలుగుదేశం పార్టీ గెలిచిన తర్వాత ముగ్గురు కార్పొరేటర్లు కర్నూలు నగర శాసనసభ్యులు టీజీ భరత్ ఆధ్వర్యంలో టీడీపీ తీర్థం పుచ్చుకున్నారు. మొత్తానికి తెలుగుదేశం పార్టీ బలం 16కు చేరింది. ఇంకో 11 మంది సభ్యులు తోడైతే అధికార మార్పు సాధ్యమే. ఇక ఎక్స్ అఫిసియో సభ్యులుగా ఎమ్మెల్యేలు ఉన్నారు. అదే క్రమంలో మేయర్ పై అవిశ్వాస తీర్మానం పెట్టడానికి కావలసిన విధివిధానాల పట్ల కూడా తెలుగుదేశం నాయకులు ప్రయత్నాలు చేస్తున్నట్లు సమాచారం. దీంతో అతి త్వరలో కర్నూలు నగరం మేయర్ పై అవిశ్వాస తీర్మానం పెట్టే అవకాశం ఉందని రాజకీయ వర్గాలలో చర్చ జరుగుతుంది అవిశ్వాస తీర్మానం కు సంబంధించిన కార్యక్రమాలు ప్రారంభమైనప్పటి నుండి నో కాన్ఫిడెన్స్ మోషన్ పూర్తయ్యే వరకు రాజకీయాలు ఆసక్తికరంగా ఉంటాయటంలో సందేహం లేదు. దీంతో నగరంలో రాజకీయాలు ఇప్పటినుండే వేడెక్కుతున్నాయనడంలో అతిశయోక్తి లేదు. మరి తెలుగుదేశం పార్టీ అసెంబ్లీలో బిల్లు ఎప్పుడు పెడుతుంది అవిశ్వాస తీర్మానానికి ఉన్న గడువు ఎప్పుడు తగ్గిస్తూ ఆదేశాలు జారీ అవుతాయి అనేది ప్రధానాంశం. త్వరలో అన్ని చక చక జరిగిపోతాయని.. అధికారం తమ చేతికి వస్తుందని తెలుగు తమ్ముళ్ల ధీమా వ్యక్తం చేస్తున్నారు. వెయిట్ అండ్ సీ...

## మంత్రి బీసీ జనార్ధన్‌రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన శ్రీ చౌడేశ్వరిదేవి ఈవో ఆలయ అర్చకులు



**బనగానపల్లెరూరల్ ,జూన్ 17, ప్రభాతవార్త:** బనగానపల్లె మండలంలోని నందవరం గ్రామంలో వెలసిన శ్రీ చౌడేశ్వరిదేవి ఆలయ కార్య నిర్వహణాధికారి, సహాయ కమిషనర్ కామేశ్వరమ్మ, ఆలయ అర్చకులు రోడ్లు, భవనాల శాఖ మంత్రి బీసీ జనార్ధన్‌రెడ్డి సోమవారం ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం మంత్రి బీసీ జనార్ధన్‌రెడ్డికి శ్రీ చౌడేశ్వరిదేవి ఆలయం తరుపున పూలమాలలు, శాలువలతో సత్కరించి అమ్మవారి తీర్థప్రసాదాలను అందజేసి మంత్రికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు,వేదపండితులు, ఆలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా బక్రీద్ పండుగ

**పత్తికొండ, జూన్ 17,ప్రభాతవార్త :** పత్తికొండ నియోజకవర్గంలో బక్రీద్ పండుగ వేడుకలు సోమవారం ముస్లిం సోదరులు ఘనంగా నిర్వహించుకున్నారు. పట్టణంలో మడ్డిగేరిలో ముస్లింసోదరులకు ఎస్ రామచంద్రరెడ్డి,నాగరత్నమ్మ దంపతులు బక్రీద్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముస్లిం సోదరులకు ఎంతో పవిత్రమైన బక్రీద్ పండుగ సంతోషంగా జరుపుకోవాలన్నారు. త్యాగానికి ప్రతీక బక్రీద్ పండుగ అన్నారు. అలాగే మండల పరిధిలోని హోసూరు,దూదేకొండ తదితర గ్రామాలతో పాటు పట్టణంలోని షాదీఖాన,పెద్దమసీదు ప్రాంతాల్లో బక్రీద్ పండుగను ఘనంగా జరుపుకున్నారు. ముస్లిం సోదరులు ఉదయాన్నే ఈద్గలకు వెళ్లి ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాలభాష,సోదరులు,ముస్లిం సోదరులు తదితరులు పాల్గొన్నారు.

## యాగంటి శ్రీ ఉమామహేశ్వరస్వామిని కుటుంబ సమేతంగా దర్శించుకున్న మంత్రి బీసీ జనార్ధన్‌రెడ్డి



**బనగానపల్లెరూరల్ ,జూన్ 17, ప్రభాతవార్త:** బనగానపల్లె మండలంలోని ప్రముఖ శైవక్షేత్రమైన యాగంటి శ్రీ ఉమామహేశ్వరస్వామిని రోడ్లు, భవనాల శాఖ మంత్రి బీసీ జనార్ధన్‌రెడ్డి కుటుంబ సమేతంగా సోమవారం దర్శించుకున్నారు. ఈ మేరకు మంత్రితోపాటు ఆయన సతీమణి రాష్ట్ర థాయ్‌బాక్సింగ్ చైర్‌పర్సన్ బీసీ ఇందిరారెడ్డి, బీసీ మనోరమ, అల్లుడు ఆలయానికి చేరుకోగానే ఈవో బి.చంద్రశేఖర్‌రెడ్డి, ఆలయ అర్చకులు ఆలయ మర్యాదలతో పూర్ణకుంభంతో పూలమాలలువేసి ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం మంత్రి కుటుంబ సభ్యులు ముందుగా శ్రీ గణపతి స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. తదనంతరం శ్రీ ఉమామహేశ్వరస్వామి అమ్మవార్లకు అభిషేకాలు, ప్రత్యేక పూజలు నిర్వహించారు. అలాగే మంత్రి కుటుంబ సభ్యులు ఆలయం వెలుపల ఉన్న బసవన్నకు కూడా ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు తీర్చుకున్నారు. అనంతరం ఆలయ అర్చకులు ఆలయ మరా ్యదలతో మంత్రి దంపతులకు శ్రీ ఉమామహేశ్వరస్వామివారి జ్ఞాపికను అందజేసి ఘనంగా సత్కరించారు. అలాగే శ్రీ స్వామివారి తీర్థప్రసాదాలను అందజేసి వేదపండితులు వేద ఆశీర్వచనాలు పలికారు. ఈ సందర్భంగా మంత్రి బీసీ జనార్ధన్‌రెడ్డి మాట్లాడుతూ శ్రీ యాగంటి ఉమామహేశ్వరస్వామి ఆశీస్సులతో మన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో రాష్ట్రం ప్రగతి పథంలో సాగిపోవాలని అలాగే రాష్ట్ర ప్రజలందరికి మంచి జరగాలని సంక్షేమం, అభివృద్ధి ఫలాలతో బనగానపల్లె నియోజకవర్గ ప్రజలు సుఖసంతోషాలతో విరాజిల్లాలని రాష్ట్ర రోడ్లు, భవనాలు మరియు మౌలిక సదుపాయాలు, పెట్టుబడుల శాఖ మంత్రి బీసీ జనార్ధన్‌రెడ్డి ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పాతపాడు సర్పంచ్ బెడదల మహేశ్వరరెడ్డి, మీరాపురం బత్తుల భాస్కర్‌రెడ్డి, పాతపాడు సంగు శంకేశ్వరరెడ్డి, ప్రసన్న కుమార్‌రెడ్డి, వేదపండితులు కిషోర్ కుమార్ శర్మ, ఆలయ అర్చకులు మహేష్ శర్మ, సత్యనారాయణ శర్మ, లోకనాథ్ శర్మ, దేవుడు, రాఘవేంద్ర శర్మ, ఆలయ సిబ్బంది రమేష్‌బాబు, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## నీటికుంటలో పడి బాలిక మృతి



**బూదూరు(మంత్రాలయం), జూన్ 17,ప్రభాతవార్త:** నియోజకవర్గకేంద్రమైన మంత్రాలయం పోలీస్ స్టేషన్ పరిధిలోని బూదూరు గ్రామంలో ప్రమాదవశాత్తు నీటికుంటలో పడి ఓ బాలిక మృతి చెందింది.వివరాల మేరకు గ్రామానికి చెందిన చాకలి వెంకప్ప,సుజాతల రెండవ కుమార్తె వైష్ణవి(7) తమ తల్లిదండ్రులు బ్రతుకుదెరువు కొరకు హైదరాబాద్ పట్టణానికి వలస వెళ్లారు.అయితే బాలిక వారి పెద్దనాన్న వద్దఉంది.సోమవారం తమ పెద్దమ్మతో కలిసి గ్రామ సమీపంలో ఉన్న నీటికుంట వద్దకు బట్టలు ఉతకడానికి వెళ్ళింది.అయితే బాలిక ప్రమాదవశాత్తు నీటికుంటలో పడి ఊపిరాడక మృతి చెందింది.కుమార్తె మృతి చెందడంతో తల్లిదండ్రులు కన్నీరు మున్నీరుగా విలపించారు.

## ప్రార్థనలో ఎమ్మెల్యే పార్థసారథి



**ఆదోని, జూన్ 17,ప్రభాతవార్త**

బక్రీద్ పండుగ సందర్భంగా ఆదోనిలో ఎమ్మెల్యే పార్థసారథి ప్రత్యేక ప్రార్థనలో పాల్గొన్నారు. సోమవారం పట్టణంలోని జామియా మసీదులో పండుగ సందర్భంగా ఎమ్మెల్యే పార్థసారథి ప్రార్థన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గ ప్రజలకు సకాలంలో వర్షాలు కురిసి పంటలు బాగా పండి మంచి దిగుబడులు రావాలని ఆకాంక్షించారు. ప్రజలందరు అష్టఐశ్వర్యాలతో ఆరోగ్యంగా ఉండాలని అల్లాను ప్రార్థించినట్లు తెలిపారు.

## త్యాగానికి ప్రతీక బక్రీద్

**మంత్రాలయం, జూన్ 17,ప్రభాతవార్త:** ముస్లిం సోదరులు అత్యంత భక్తిశ్రద్ధలతో జరుపుకునే బక్రీద్ పర్వదిన త్యాగానికి ప్రతీక అని జామియా మసీద్ ఇమామ్ ఖాజా బందేనవాజ్ అన్నారు.సోమవారం మంత్రాలయం మండలంలో బక్రీద్ పర్వదిన వేడుకలను ఘన ంగా జరుపుకున్నారు.ఈ సందర్భంగా ఇమామ్‌బందేనవాజ్ అధ్వర్యంలో తెల్లవారుజామునుండే ప్రత్యేక ప్రార్థనలు చేశారు.బక్రీద్ పర్వదిన విశిష్టతను ఇమామ్ చదివి వినిపించారు.అదేవిధంగా మండల పరిధిలోని అన్ని గ్రామాల్లో బక్రీద్ పర్వదిన వేడుకలు ఘనంగా జరిగాయి.ఈ కార్యక్రమంలో మతపెద్దలు గాజులభాష,సాబ్‌జాన్, నూర్‌అహ్మద్,ఫకృద్దీన్,ఖాజాహుసేన్‌తాత,షాబువలి అధిక సంఖ్యలో ముస్లిం సోదరులు పాల్గొన్నారు.

## చికెన్ మార్కెట్‌లో కంపు కంపు...

**- పట్టించుకోని మున్సిపాలిటీ సిబ్బంది**

ఆదోనిలీగల్, జూన్17, ప్రభాతవార్త; ఆదోని పట్టణంలోని నడిబొడ్డున ఉన్న చికెన్ మార్కెట్‌లో అపరిశుభ్రత చోటు చేసుకుంది. దుర్వాసనతో కంపు కొడుతున్నా ఇంతవరకు ఈ చికెన్ మార్కెట్ వైపు తొంగి చూసిన మున్సిపాలిటీ సిబ్బంది లేనే లేరని పేర్కొనవచ్చు. ముఖ్యంగా ఈ పరిసర ప్రాంతాలను పట్టించుకొని చర్యలు తీసుకోవాల్సిన శానిటరీ ఇన్‌స్పెక్టర్‌లు అడ్రస్ లేరు. ప్రస్తుత ఎమ్మెల్యే డాక్టర్‌పార్థసారథి ఆదోనిని మరో రెండో ముంబాయిగా తీర్చిదిద్దాలన్న ఆలోచనలతో పరిపాలన చేపట్టారు. కానీ ఇందుకు విరుద్ధంగా మున్సిపాలిటీ అధికారులు అపరిశుభ్రత వైపు కన్నెత్తి చూడడం లేదు అని చెప్పవచ్చు. ఏదేమైనా ఆదోని నడిబొడ్డున ఉన్న చిన్నమార్కెట్ దగ్గర డ్రెయినేజీ కాలువలతో పాటు చికెన్ వాసన కూడా విపరీతంగా ఉందని ప్రజలు వాపోతున్నారు. తక్షణమే మున్సిపాలిటీ అధికారులు చిన్నమార్కెట్ దగ్గర ఉన్న చికెన్ దుకాణాల పరిసర ప్రాంతాలన్నీ శుభ్రపరచాల్సిన అవసరం ఉందని ప్రజలు సంబంధిత అధికారులను కోరుతున్నారు.

## విద్యుత్‌షాక్‌తో బాలుడికి తీవ్ర గాయాలు



**సౌళహళ్ళి(మంత్రాలయం), జూన్ 17,ప్రభాతవార్త:** మంత్రాలయం మండలం మాధవరం పోలీస్ స్టేషన్ పరిధిలోని సౌళహళ్ళి గ్రామంలో విద్యుత్‌షాక్‌తో ఓ బాలుడికి తీవ్ర గాయాలయ్యాయి.వివరాల మేరకు గ్రామానికి చెందిన బోయ శ్రీనివాసులు కుమారుడు బోయ వరుణ్ అనే బాలుడు విద్యుత్ స్థంభం కింద వరకు వైర్లు వేలాడుతూ ఉండడంతో బాలుడు అనుకోకుండా విద్యుత్ వైర్‌ను పట్టుకున్నాడు.అయితే బాలుడికి విద్యుత్‌షాక్ తగిలి చేతికి తీవ్ర గాయాలయ్యాయి.బాలుడిని మెరుగైన వైద్యం నిమిత్తం ఆదోని ఆసుపత్రికి తరలించారు.విద్యుత్ లైన్‌మెన్ నిర్లక్ష ్యంతోనే ఈ ప్రమాదం జరిగినట్లు గ్రామస్తులు చర్చించుకుంటున్నారు.ఇప్పటికైనా విద్యుత్‌శాఖ అధికారులు స్పందించి వేలాడుతున్న విద్యుత్ వైర్లను తొలగించి ప్రజల ప్రాణాలను కాపాడాలని గ్రామస్తులు కోరతున్నారు.

## ఘనంగా బక్రీద్ వేడుకలు

**జూపాడుబంగ్లా, జూన్ 17 ప్రభాతవార్త :** త్యాగానికి ప్రతీకగా జరుపుకునే బక్రీద్ పండుగను సోమవారం ముస్లీమ్ సోదరులు బక్రీద్ పండుగను(ఈద్-ఉల్-అద) ఘనంగా జరుపుకున్నారు. మండలంలోని జూపాడుబంగ్లా, తంగడంచ, పారుమంచాల, మండ్లెం, తర్తూరు, 80 బన్నూరు, తూడిచెర్ల తదితర గ్రామాల్లో ముస్లీమ్‌లు నూతన వస్త్రాలు ధరించి ఈద్గాల వద్ద ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఒకరినొకరు అలింగనం చేసుకుంటూ పండు శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ప్రవక్తల అచంచలమైన దైవ భక్తి,త్యాగ నిరతికి బక్రీద్ అద్దం పడుతుంది. జీవితంలో ఎదురయ్యే సమస్యలకు భయపడకుండా, దేవునిపై విశ్వాసంతో సన్మార్గంలో జీవనం సాగించాలనే గొప్ప సందేశాన్ని బక్రీద్ ఇస్తుంది.

## పెద్దాసుపత్రి ప్రక్షాళన..!

**(మొదటి పేజీ తరువాయి ) :** కర్నూలు ఆస్పత్రి ప్రక్షాళన పై స్థానిక మంత్రి కూడా ప్రత్యేక ఆసక్తి కలిగి ఉన్నట్లు సమాచారం. జిల్లాకు చెందిన మంత్రి టీజీ వెంకటేష్‌కు నగరపాలక సంస్థతో పాటు వైద్యశాఖ పై పూర్తి పట్టు ఉంది. దీంతో ఆయన అధికారంలోకి రాగానే ఆసుపత్రి అభివృద్ధిపై... ఆసుపత్రి ప్రక్షాళన పై ఆసక్తి చూపుతున్నట్లు తెలుస్తోంది. ఏది ఏమైనా అతి త్వరలో మార్పులు చేర్పులు తప్పేలా లేవు.

ప్రస్తుతం జనరల్ ఆస్పత్రి సూపరింటెండెంట్‌గా పనిచేస్తున్న డాక్టర్ ప్రభాకర్ రెడ్డి సీనియర్లను కాదని పదవి పొందాడు. దీంతో ఆయన కన్నా సీనియర్లు ఆయనకు సలాం కొడుతున్నారు. అంతేగాక ఆయన సామాజిక మాధ్యమాలలో ఇంతవరకు పెట్టిన పోస్టులు ఆయనకు ఇబ్బందికరంగా మారాయి. వైద్య శాస్త్రానికి సంబంధించిన విషయాలు తోపాటు వైసీపీ ప్రభుత్వ పథకాలకు సంబంధించి కూడా ఆయన చాలా పోస్టులు సామాజిక మాధ్యమాల ద్వారా పంపాడు. కానీ ఆయన వైయస్సార్‌సి పార్టీ పథకాలను ప్రచారం చేశారని వాదన ఉంది. ఉద్యోగం కన్నా ప్రచారాలకు ప్రాధాన్యత ఇచ్చడనే విమర్శలున్నాయి. తాజాగా సూపరింటెండెంట్గా బాధ్యతలు చేపట్టినప్పటికీ ఆయన సిబ్బంది పట్ల దురుసుగా ప్రవర్తిస్తున్నాడనే విమర్శలు ఉన్నాయి. అంతేకాక తనను కలవాలంటే ఆసుపత్రి అభివృద్ధి కమిటీకి పదివేల రూపాయలు కట్టి రసీదుతో రావాలని ఆయన చెప్పడం వివాదం రేపింది. ఆయనను అభినందించడానికి మాత్రమే కాక.. అవసరాలు చెప్పేందుకు కూడా ఆస్పత్రి సిబ్బంది ఇతర వైద్యులు కలుస్తారు. అలాంటి వారికి సైతం ఈ పదివేల రూపాయలు కట్టాలని నిబంధన నిరాశను మిగిల్చింది. ఇలాంటి నిర్ణయాలు రాజకీయాలలో కానీ, సేవా రంగంలో కానీ పనిచేస్తాయి, కానీ ప్రభుత్వ రంగంలో పనిచేయవని.. అలా నిబంధనలు పెట్టడం అధికార దుర్వినియోగానికి నిదర్శనం అనే విమర్శలు వినిపిస్తున్నాయి. ఏది ఏమైనా ప్రభాకర్ రెడ్డి పర్యవేక్షకుడిగా ఉండడం పట్ల అధికార పార్టీలోనూ, కొందరు సీనియర్ వైద్యులలోనూ వ్యతిరేకత ఉందనడంలో సందేహం లేదు. తాజా మార్పులు చేర్పులలో ఈ విషయంపై ఎలాంటి నిర్ణయాలు ఉంటాయో వేచి చూడాల్సిందే.

## నీటి తిమింగలాలు..!

**(మొదటి పేజీ తరువాయి ) :** ఈ దందాలో అధికారులకు ముడుపులు ముడుతున్నాయనే బహిరంగ ఆరోపణలు వినిపిస్తున్నాయి. రోజు వసూలు చేసిన ముడుపులలో ఆ శాఖ అధికారులకు కూడా ముడుపులు ముడుతున్నాయని అందుకోసమే యధేచ్ఛగా నీటి దందా జరుగుతుందని పలువురు ఆరోపిస్తున్నారు. ఈ విధంగా నీటి దందా చేయడం వల్ల మున్సిపాలిటీ ఆదాయానికి గండి పడుతుందని ఇలా చేయడం వల్ల ఆదోని పట్టణం ఇంకెక్కడ అభివృద్ధి చెందుతుందని పురప్రజలు గుసగుసలాడుతున్నారు.

## మంత్రులను కలిసిన ఎమ్మెల్యే గిత్తా జయసూర్య



**నందికొట్కూరు, జూన్ 17, ప్రభాతవార్త:** రాష్ట్ర రోడ్లు భవనాల,మౌలికవసతుల శాఖ మంత్రి బీసీ జనార్ధన్‌రెడ్డి, మరియు రాష్ట్ర న్యాయశాఖ మరియు మైనార్టీ సంక్షేమశాఖ మంత్రి ఎన్.యం.డి. ఫరూక్‌ను నందికొట్కూరు నియోజకవర్గం ఎమ్మెల్యే గిత్తా జయసూర్య మర్యాద పూర్వకంగా కలిసారు.ఈ కార్యక్రమంలో టి.డి.పి.నాయకులు మాండ్ర సురేంద్ర నాథ్‌రెడ్డి, వీరం ప్రసాద్‌రెడ్డి, కాతారమేష్‌రెడ్డి, బాస్కర్‌రెడ్డి,పుచాని మహేశ్వర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## భక్తి శ్రద్ధలతో బక్రీద్ పర్వదినం

**కొత్తపల్లి, జూన్17,ప్రభాతవార్త :** మండలంలోని ఆయాగ్రామాలలో ముస్లీంలు ఎంతో భక్తిశ్రద్ధలతో బక్రీద్ పర్వదినాన్ని జరుపుకున్నారు.సోమవారం మండల పరిధిలోని శివపురం, నందికుంట, దుద్యాల,ఎదురుపాడు,కొక్కెరంచ,ముసలిమడుగు గ్రామాలలో ముస్లీంలు బక్రీద్‌ను త్యాగానికి మరోపేరుగా భక్తి,భావం తో జరుపుకున్నారు.దైవ ప్రవక్త ఇబ్రహీం మహోన్నత త్యాగాన్ని పురష్కరించుకొని బక్రీద్‌ని మస్జీద్‌లలో,దర్గాల వద్ద ప్రత్యేక ప్రార్థనలు చేసుకున్నారు.నూతన వస్త్రాలు ధరించి మత పెద్దలతో ప్రవచనాలు చేసుకొని పిల్లలు,పెద్దలు తారతమ్యం లేకుండా ఒకరినోకరు ఆలింగనం చేసుకుంటూ బక్రీద్ శుభాకాంక్షలు తెలుపుకున్నారు.

## డా.ముంతాజ్ బేగంకు జాతీయ యోగ రత్న అవార్డు

కర్నూలు హాస్పిటల్, జూన్ 17, ప్రభాతవార్తః గత 15 సంవత ్సరాలుగా నిర్విరామమంతా యోగాతో పాటుసేవా కార్యక్రమాలను నిర ్వహిస్తున్న కర్నూలు చెందిన ప్రముఖ యోగ గురువు డా.ఎస్ ముంతాజ్ బేగంకు జాతీయ యోగా టీచర్ అవార్డుతో పాటు యోగా రత్న అవార్డును హర్యానాకు చెందిన మానవీయ నిర్మాన్‌మంచు ఇండియా ప్రకటించింది. జూన్ 21న 10వ అంతర్జాతీయ యోగ దినోత ్సవాన్ని పురష్కరించుకొని ఈ అవార్డను ముంతాజ్ బేగం హర్యానాలో అందుకున్నారు. ముంతాజ్ బేగంకు అవార్డు రావడం వల్ల జిల్లా యోగ సంఘం చైర్మన్ శ్రీధర్‌రెడ్డి అధ్యక్ష కార్యదర్శులు, సంఘాల ప్రతినిధులు యోగ సంఘం నాయకులు హర్షం వ్యక్తం చేశారు.

## నేడు ఘనంగా పావన నరసింహస్వామి స్వాతినక్షత్ర వేడుకలు

**బనగానపల్లె ,జూన్ 17, ప్రభాతవార్త:** పట్టణ శివార్లలోని కొలువైన శ్రీశ్రీశ్రీ చెంచులక్ష్మి సమేత పావన నరసింహస్వామి దేవస్థానం నందు స్వాతినక్షత్ర వేడుకలను మంగళవారం నిర్వహించనున్నట్లు దేవస్థానం వ్యవస్థాపక అధ్యక్షులు, ఆలయ ధర్మకర్త మరియు ప్రధాన అర్చకులు బాలిశెట్టి పావన నరసింహమూర్తి తెలిపారు. వేకువజాము నుంచే స్వామివారికి తులసీదళాలతో అభిషేకాలు, అర్చనలు, ప్రత్యేక పూజలు నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు.

## భక్తిశ్రద్ధల నడుమ బక్రీద్ వేడుకలు

**బేతంచెర్ల ,జూన్ 17, ప్రభాతవార్త:** ముస్లిం సోదరులకు అత్యంత పవిత్రమైన పర్వదినాల్లో ఒకటైనా బక్రీద్ పండుగను సోమవారం భక్తి శ్రద్ధల నడుమ జరుపుకున్నారు. ఈ సందర్భంగా ముస్లిం సోదరులు ఈద్గా దగ్గరకు చేరుకుని ప్రత్యేక ప్రార్థనలు చేశారు. అనంతరం మండల ఖాజీ పర్వదినం యొక్క విశిష్ఠతను వివరించడం జరిగింది. ఒకరికొకరు ఆలింగనం చేసుకుని పండుగ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. త్యాగానికి ప్రతిరూపంగా జరుపుకునే బక్రీద్ పండుగ ఎంతో పవిత్రమైందని ముస్లిం పెద్దలన్నారు. ఈ ప్రార్థనల్లో పలువురు ముస్లిం ప్రముఖులు పాల్గొన్నారు.

## ముస్లిం సోదరులకు బక్రీద్ శుభాకాంక్షలు తెలిపిన మాజీ ఎమ్మెల్యే కాటసాని



**బనగానపల్లె ,జూన్ 17, ప్రభాతవార్త:** ముస్లిం పవిత్ర పర్వదినమైన బక్రీద్ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి నియోజకవర్గ ముస్లిం సోదరులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి మాట్లాడుతూ స్వార్ధం, అసుయ, మనుషుల మధ్య తారతామ్య బేధాలు లేకుండా రాగద్వేషాలు విడిచిపెట్టి ప్రపంచ ముస్లిం మానవళి శాంతి, త్యాగనీరతిని వ్యాపింపజేయడమే బక్రీద్ పండుగ ముఖ్య ఉద్దేశ్యమన్నారు. అన్ని గుణముల కన్నా దానగుణం గొప్పదని అదే బక్రీద్ సారంశమని ఆయన అన్నారు. అలాగే ముస్లిం సోదరులు ఈ పండుగ సందర్భంగా ఖుర్బానీ ద్వారా పేదలకు ఆహార వితరణ చేయడం జరుగుతుందన్నారు. హజరత్ ఇబ్రహీమ్ త్యాగనీరతిని స్మరించుకుంటూ బక్రీద్ పండుగను ఎంతో భక్తిశ్రద్ధలతో జరుపుకుంటున్న ముస్లిం సోదరులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఆయనతోపాటు వైసీపీ అవుకు మండల కన్వీనర్ కాటసాని తిరుపాల్‌రెడ్డి, అత్తార్ జాహీద్, అత్తార్ అఖిల్, చిన్న బాబు(గబ్బర్ సింగ్), ఎస్.షేక్షావలి, ఉసేన్‌బాషా, కాటసాని అభిమానులు ఉన్నారు.

## గవర్నమెంట్ ఆసుపత్రిపై ప్రత్యేక దృష్టిపెట్టండి

**కర్నూలు హాస్పిటల్, జూన్ 17, ప్రభాతవార్తః** ఏపీ మెడికల్ ఎంప్లాయిస్ యూనియన్ ప్రభుత్వ సర్వజన వైద్యశాల అధ్యక్షుడు బాలు నాయక్ అధ్వర్యంలో యూనియన్ నాయకులు హరిచంద్రనాయుడు, సురేష్, రమేష్, గణేష్‌ల అధ్వర్యంలో ఎంపీ పంచలింగాల నాగరాజును మర్యాదపూర్వకంగా కలిసి అభినందనలు తెలిపారు. ప్రభుత్వ సర్వజన వైద్యశాలపై ప్రత్యేక దృష్టి పెట్టి, మంచి అభివృద్ధి చేయాలని ఏపీ మెడికల్ ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు ఎంపీని కోరారు.స్పందించిన ఎంపీ నాగరాజు తప్పకుండా మంచి అభివృద్ధిలోకి తెస్తామని పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో ఏపీ మెడికల్ యూనియన్ నాయకులు రంజిత్, రాజు తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ అక్రమ కనెక్షన్లు..

**- అక్రమ కనెక్షన్లు తొలగించడంలో అధికారులు విఫలం**

**- మామూళ్ల మత్తులో జేఎల్‌ఎంలు..? - ఆలస్యంగా వెలుగులోకి వచ్చిన వైనం..**

**ఆదోని రూరల్, జూన్ 17,ప్రభాతవార్త**



విద్యుత్ శాఖలో కొందరు కిందిస్థాయి అధికారుల వలన రోజురోజుకు అవినీతి పెరిగిపోతుంది. రైతులు,ప్రజల నుండి చేయి తడపనిదే పని కాదన్న సామెతకు నిలువెత్తు నిదర్శనం నియోజకవర్గంలోని చిన్న హరివాణం గ్రామంలో ఒక మసీదు నుండి విద్యుత్ అక్రమ కనెక్షన్ తీసుకున్న సంఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. విద్యుత్ అధికారులు గ్రామస్థాయిలో జూనియర్ లైన్‌మెన్‌లను గత రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించింది. అయితే కొందరు జూనియర్ లైన్‌మెన్‌లు మాత్రం చెయ్యి తడిపితే తప్ప పనులు చేయాలన్న సంఘటనలు కొన్ని గ్రామాలలో ఆరోపణలు వినిపిస్తున్నాయి. చిన్న హరివాణం గ్రామంలో ఒక మసీదు నుంచి ఒక వ్యక్తి అక్రమ కనెక్షన్‌ను తీసుకుని ఆ గ్రామంలో నివసిస్తున్నాడు. అయితే ఆ గ్రామంలో విధులు నిర్వహిస్తున్న జేఎల్‌ఎం మాత్రం పైస్థాయి అధికారులకు సమాచారం ఇవ్వకుండ వున్నాడు. ఎందుకు చర్యలు తీసుకోవడం లేదో ఆ వ్యక్తి దగ్గర నుండి మామూలు తీసుకున్నాడా..లేక ఇంకేమైనా ఆశించాడా..అనే సంగతి పక్కన పెడితే ఇక్కడ మాత్రం అక్రమ విద్యుత్ కనెక్షన్లు ఇవేకాక మరెన్నో ఉన్నాయని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. ఏదేమైనా పైస్థాయి అధికారులు ఇలాంటి వారిపై చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

## ధర్మవరం సుబ్బారెడ్డిని ఘనంగా సన్మానించిన టంగుటూరు శీనయ్య



**బనగానపల్లెరూరల్ ,జూన్ 17, ప్రభాతవార్త:** టీడీపీ రాష్ట్ర నాయకులు ధర్మవరం సుబ్బారెడ్డిని టీడీపీ నంద్యాల పార్లమెంట్ వాణిజ్య విభాగం అధ్యక్షులు టంగుటూరు శీనయ్య, సీనియర్ న్యాయవాది నాగేంద్రారెడ్డిలు సోమవారం సన్మానించారు. ఈ మేరకు ఆర్‌అండ్‌బీ శాఖ మంత్రి బీసీ జనార్దన్‌రెడ్డి నివాసానికి ధర్మవరం సుబ్బారెడ్డి ముందుగా చేరుకుని ఆయనను మర్యాదపూర్వకంగా కలిసి తగు విధంగా సత్కరించారు. ఇందులో భాగంగానే టంగుటూరు శీనయ్య కార్యాలయంలో ధర్మవరం సుబ్బారెడ్డి పాత్రికేయులతో మాట్లాడి ప్రపంచ ఆర్యవైశ్య మహాసభ నంద్యాల జిల్లా అధ్యక్షులు, టీడీపీ నంద్యాల పార్లమెంట్ వాణిజ ్య విభాగం అధ్యక్షులు టంగుటూరి శీనయ్య తమకు మంత్రి స్నేహితులని అలాగే ఆర్యవైశ్య సామాజిక వర్గానికి చెందినవారు కేవలం వ్యాపార రీత్యా తమ ఆర్థికాభివృద్ధే ధ్యేయంగా చేసుకునే వ్యక్తులు ఎంతో మంది ఉన్నారని అయితే బనగానపల్లె నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ అభివృద్ధికి బీసీ జనార్దన్‌రెడ్డి కుటుంబానికి అత్యంత ఆప్తులుగా ఉండి పార్టీ అభివృద్ధికి టంగుటూరి శీనయ్య కృషి చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా టంగుటూరి శీనయ్య మాట్లాడుతూ ధర్మవరం సుబ్బారెడ్డి భవిష్యత్తులో సీఎం చంద్రబాబు నాయుడు సహకారంతో మంత్రి బీసీ జనార్దన్‌రెడ్డి ఆధ్వర్యంలో మంచి పదవులు వరిస్తాయని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ హెడ్‌మాస్టర్ ఐ.ఎన్.పక్కీరారెడ్డి, మీరాపురం బత్తుల భాస్కర్‌రెడ్డి, బత్తుల బాలిరెడ్డి,ఆర్.సి.నాగిరెడ్డి, పాతపాడు కృష్ణారెడ్డి, వంకదార ప్రసాద్,టీచర్ నాగరాజు, యనకండ్ల ఖాదర్, యాగంటిపల్లె రఘురామిరెడ్డి, రాంబాబు, తలారి హరి, ఆర్యవైశ్య ప్రముఖులు కాసుల జంగంశెట్టి తదితరులు పాల్గొన్నారు.

## కుందూనదిలో గుర్రపు డెక్కను తొలగించాలి

**- రైతులు విజ్ఞప్తికి స్పందించిన మంత్రి ఎన్‌ఎండి ఫరూక్**



**నంద్యాల, జూన్ 17, ప్రభాతవార్త ప్రతినిధిః** కుందూ పరివాహక ప్రాంతంలో గుర్రపు డెక్క రబ్బరు చెట్లు ఏపుగా పెరిగి ప్రవాహానికి అడ్డుపడడం రైతులకు సమస్యగా మారింది. గుర్రపు డెక్క, రబ్బరు చెట్ల వల్ల పశువులు, మనుష్యులకు ప్రమాదకరమని అందులో చిక్కుకుంటే తిరిగి రావడం చాల కష్టమని అలాగే వరదల సమయంలో తూములకు అడ్డుపడి బ్రిడ్జిపై నుండి పారే ప్రమాదం ఉందని తెళ్ళపూరి గ్రామ టిడిపి అధ్యక్షులు తులశేశ్వర్‌రెడ్డి, గ్రామ రైతులు రాష్ట్ర న్యాయ, మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్‌ఎండి ఫరూక్ దృష్టికి తెచ్చారు. స్పందించిన మంత్రి ఫరూక్ తెళ్ళపూరి గ్రామం వద్ద ఏపుగా పెరిగిన గుర్రపు డెక్క రబ్బరు చెట్లను పరిశీలించారు. అనంతరం నీటి పారుదల శాఖాధికారులకు గుర్రపుడెక్క, రబ్బరు చెట్లను వెంటనే తొలగించాలని సూచించడంతో కుందూ ప్రవాహక ప్రాంతంలో వీఫరితంగా పెరిగిపోతున్న చెట్లను ఖరీఫ్ సీజన్‌లో తొలగిస్తామని అధికారులు సమాధానం ఇచ్చారు. మంత్రి వెంట ఆ ప్రాంతాన్ని సందర్శించిన వారిలో తాతిరెడ్డి తులసిరెడ్డి, తెళ్ళపూరి గ్రామ సర్పంచ్ తులశేశ్వర్‌రెడ్డి, గోస్పాడు జున్ను శ్రీనివాసరెడ్డి, వీర సింహారెడ్డి, సాంబారం గోపాల్‌రెడ్డి, దీబగుంట్ల అధ్యక్షులు ఈశ్వర్‌రెడ్డి, ఎక్స్ కన్వీనర్ వేమారెడ్డిలు ఉన్నారు.

## మంత్రి బీసీ జనార్ధన్‌రెడ్డికి అభినందనలు వెల్లువ



**నంద్యాల, జూన్ 17, ప్రభాతవార్త ప్రతినిధిః** రోడ్ల భవనాల శాఖ మంత్రి బీసీ జనార్ధన్‌రెడ్డికి పలువురు అభినందనలు తెలిపారు. మంత్రి బీసీ జనార్ధన్‌రెడ్డి స్వగహాం నందు తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సోమిశెట్టి వెంకటేశ్వర్లు, పార్టీ నాయకులు ఇల్లూరి లక్ష్మయ్య,రాష్ట్ర తెలుగుయవత ఉపాధ్యక్షులు సోమిశెట్టి నవీన్‌లతో మంత్రి బీసీని మర్యాదపూర్వకంగా కలిసి అభినందనలు తెలిపారు. ఈసందర ్భంగా సోమిశెట్టి వెంకటేశ్వర్లు బీసీ జనార్ధన్‌రెడ్డిని శాలువతో సత్కరించడం జరిగింది. గత వైసీపీ ప్రభుత్వ హయాంలో రాష్ట్రంలో రోడ్లు గుంతలు ఏర్పడి ప్రయాణానికి ఇబ్బందిగా ఉండేదని అయితే ఇప్పుడు రాష్టంలో అన్నిరోడ్లు బాగు చేయించే బాధ్యత ప్రజలు తెలుగుదేశం ప్రభుత్వంపై పెట్టుకున్న నమ్మకాన్ని నిలబెట్టాలని మంత్రి జనార్ధన్‌రెడ్డిని సోమిశెట్టి వెంకటేశ్వర్లు కోరారు. ఈకార్యక్రమంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## బనగానపల్లె నియోజకవర్గంలో ఘనంగా బక్రీద్ వేడుకలు



**బనగానపల్లె ,జూన్ 17, ప్రభాతవార్త:** నియోజకవర్గంలో బక్రీద్ పర్వదినాన్ని ముస్లిం సోదరులు సోమవారం ఘనంగా జరుపుకున్నారు. పట్టణంలోని వివిధ కాల నీల నుండి ఈద్గా దగ్గరకు చేరుకున్న ముస్లిం సోదరులు ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈ సందర్భంగా ముక్తి సయ్యద్ అబ్దుల్ ఉసేన్ ఖాద్రీ మాట్లాడుతూ అల్లా పంపిన ప్రవక్తల్లో ఒకరైనా హజరత్ ఇబ్రహీమ్ త్యాగనీరతికి ప్రతీకగా బక్రీద్ పండుగను జరుపుకుంటామన్నారు. ఇస్లాం క్యాలెండర్‌లోని బక్రీద్ మాసం 11వ రోజున ఈ పండుగను జరుపుకోవడం ఆనవాయితీ. సమాజంలో పేరుకుపోయిన రుగ్మతల నుండి జనాలను జాగృత పరుస్తూ సన్మార్గంలో నడిపించేందుకు అల్లా భూ మండలానికి 80వేల మంది ప్రవక్తలు పంపినట్లు ముస్లిం ఆరాధ ్య గ్రంథమైన దివ్య ఖురాన్ చెబుతుందన్నారు. ఈ క్రమంలోనే హజరత్ ఇబ్రహీమ్ ఆయన సతీమణి హాజీరాలకు వారి వృద్దాప్యంలో అల్లా వారి సంతాపన ప్రాప్తి కలిగించారన్నారు. లేకలేక జన్మించిన తమ కుమారుడు ఇస్మాయిల్‌ను వృద్ధ దంపతులు అల్లారుముద్దుగా పెంచుకుంటున్న తరుణంలో ఒక రోజు రాత్రి ఇబ్రహీమ్ తన కుమారుడు ఇస్మాయిల్‌ను అల్లా పేర బలిదానం చేసినట్లు కలగంటారు. దీనికి ప్రతీగానే బక్రీద్ జరుపుకోవడం జరుగుతుందని ఆయన అన్నారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు ఈద్గాల వద్ద బందోబస్తు నిర్వహించారు.

# త్యాగానికి ప్రతీకగా నిలిచే పండుగ బక్రీద్



**వెల్దుర్తి,జూన్17,ప్రభాతవార్త :** త్యాగానికి ప్రతీకగా నిలిచేది బ క్రీద్ పండుగ అని ముస్లిం మత గురువులు తెలిపారు.వెల్దుర్తి మండలంలో సోమవారం ముస్లిం సోదరులు బక్రీద్ వేడుకలు భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు.ఈ సందర్భంగా ఆయా గ్రామాలలోని ఈద్గాలలో ముస్లిం సోదరులు (ఈదుల్ అధా)ప్రత్యేక నమాజులు చేశారు.వెల్దుర్తి పట్టణ సమీపంలోని ఈద్గాలో ,పట్టణంలోని ఈద్గా మస్జిద్‌లో గురువులు ప్రత్యేక ప్రార్థనలు చేశారు.గురువులు పవిత్ర గ్రంథం దివ్యఖురాన్‌ను పఠించి అందులోని సూక్తులను భక్తులకు వివరించారు.సమాజంలోని నిరుపేదలకు ప్రతి ముస్లిం సోదరుడు అన్ని విధాలా ఆదుకోవాలని సూచించారు.కొందరు పరిస్థితులు బాగాలేక కడుపేదరికంతో వచ్చి అడిగే వారికి సహాయ సహకారాలు అందించాలని సూచించారు.కులం,మతం అని చూడకుండా సహాయం చేయాలన్నారు. పరమతసహానం పాటించాలన్నారు.ప్రార్థనల అనంతరం చిన్నారులు,యువకులు,వృద్ధులు ఒకరికొకరు ఈద్‌ముబారక్ శుభాకాంక్షలు తెలుపుకున్నారు.అదేవిధంగా మండలంలోని రత్నాపల్లి,రామళ్లకోట, కలుగోట్ల, పుల్లగుమ్మి, బుక్కాపురం,గోవర్ధనగిరి,బొమ్మిరెడ్డిపల్లి, అల్లుగుండు,యల్.నగరం,నార్లాపురం, నర్సాపురం తదితర గ్రామాల్లోని ఈద్గాలలో బక్రీద్ వేడుకలు జరుపుకున్నారు.గురువులు మాట్లాడుతూ అల్లాహ్ దాసుడైన మహమ్మద్ ప్రవక్త అడుగుజాడల్లో ప్రతి ముస్లిం సోదరులు నడుచుకోవాలన్నారు.దైవచింతన,పాపభీతి కలిగి ఉండాలన్నారు.మద్యం సేవించరాదన్నారు.అబద్దాలు ఆడరాదన్నారు.ముఖ్యంగా తల్లితండ్రులకు సేవ చేయాలన్నారు.పెద్దలను గౌరవించాలన్నారు.తప్పనిసరిగా 5 పూటలు నమాజ్ చేయాలన్నారు.జీవితంలో ఒక్కసారైనా మక్కాయాత్ర చేయాలన్నారు.రంజాన్ మాసంలో కఠిన ఉపవాసదీక్షలు చేపట్టాలన్నారు.సదఖా,జకాత్,ఫిత్రాలు నిరుపేదలకు,మదరసాలకు ఇవ్వాలన్నారు.ఈ వేడుకల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా వెల్దుర్తి సర్కిల్ సిఐ మధుసూధన్‌రావు ఆధ్వర్యంలో వెల్దుర్తి ఎస్సై సునీల్‌కుమార్ పర్యవేక్షణలో పోలీస్‌సిబ్బంది ఈద్గాల వద్ద,మస్‌జిద్‌ల వద్ద బందోబస్తు చర్యలు చేపట్టారు.

# మండలవ్యాప్తంగా ఈద్గాల వద్ద సందడి

- బక్రీద్ సందర్భంగా ముస్లిం సోదరుల ప్రత్యేక ప్రార్థనలు



**గడివేముల, జూన్17, ప్రభాతవార్త;** గడివేముల మండలంలోని అన్ని గ్రామాల్లో సోమవారం నాడు బక్రీద్ పర్వదిన వేడుకలు ముస్లీం సోదరులు, పెద్దల ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. ఉదయం నుంచే ముస్లీం సోదరులు మసీదులు, ఈద్గాల వద్దకు వెళ్లి ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ప్రత్యేక ప్రార్థనల అనంతరం మతగురువులు ధార్మికో ఉపన్యాసం చేశారు. దైవ ప్రవక్త ఇబ్రహీం మహోన్నత త్యాగాన్ని స్మరించుకుంటూ బక్రీద్ పండగను జరుపుకుంటున్నారన్నారు. త్యాగ నిరతికి బక్రీద్ పండగ నిదర్శనమని, ధనిక, పేద అన్న తారతమ్యం లేకుండా రాగద్వేషాలకు అతీతంగా ముస్లీం సోదరులందరూ భక్తిశ్రద్ధలతో ఈ పండగను జరుపుకున్నారు. పండగ సందర్భంగా ముస్లీం సోదరులు ఒకరికొకరు శుభాకాంక్షలు తెలుపుకుంటూ బంధుమిత్రులతో సంతోషంగా గడిపారు. బక్రీద్ విశిష్టతలో భాగమైన ఖుర్బానీని చుట్టుపక్కల వారికి దానంగా అందజేశారు.

# కాటికాపర్లను నాల్గవ తరగతి ఉద్యోగులుగా గుర్తించి ఉపాధి ఇవ్వాలి



**ఆదోని రూరల్,జూన్ 17,ప్రభాతవార్త :** కాటికాపర్లను నాల్గవ తరగతి ఉద్యోగులుగా గుర్తించి ఉపాధి ఇవ్వాలని కాటికాపరి గుంతలు తీసే బేగరుల సంఘం జిల్లా అధ్యక్ష,కార్యదర్శులు ఎండి ఆనంద్‌బాబు,ఎన్‌జి కృష్ణుడు డిమాండ్ చేశారు. సోమవారం పట్టణంలోని తిక్కస్వామి దర్గా వెనుక ఉన్న స్మశాన ఘాట్ వద్ద కాటికాపరి గుంతలు తీసే బేగరుల సంఘం కర్నూలు జిల్లా కమిటీ సమావేశాన్ని ఆ సంఘం జిల్లా ఉపాధ్యక్షులు బి తిక్కప్ప అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశాన్ని ఉద్దేశించి వారు మాట్లాడుతూ గత ఏడాది కాలంగా జిల్లాలో సామాజిక వృత్తిని నిర్వహిస్తున్న కాటికాపరుల సమస్యలపై నిర్వహించిన కార్యక్రమాలను వివరించారు. జిల్లా కేంద్రంతో పాటు,రాష్ట్ర రాజధాని విజయవాడలో సైతం ఆందోళన నిర్వహించినా గత ప్రభుత్వం కాటికాపరుల సమస్యలు పరిష్కారం పక్కన పెడితే దానిని ఒక వృత్తిగా గుర్తించే ప్రయత్నం కూడా చేయలేదన్నారు. రాష్ట్రంలో కొత్తగా ఏర్పడ్డ ప్రభుత్వం దళితులైన కాటికాపరుల సమస్యలపై దృష్టి పెట్టి పరిష్కరించాలన్నారు. పరిష్కరించేలా కార్యకర్తలంతా మరింత చైతన్యంతో కృషి చేయాలన్నారు. కాటికాపరులను నాల్గవ తరగతి ఉద్యోగులుగా గుర్తించి ఉపాధి కల్పించే వరకు వివిధ రూపాల్లో ఉద్యమించేందుకు సిద్ధం కావాలని వారు పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో కెజీబియస్ జిల్లా ఉపాధ్యక్షులు యువరాజు, వీరేష్,రాజారమేష్,జిల్లా సహాయ కార్యదర్శులు ఈశ్వరయ్య,రంగన్న,నాగేషులు,జిల్లా నాయకులు ఆదోని మునిస్వామి,గోనెగండ్ల మల్లికార్జున, కౌతాళం తాయన్న,మారయ్య,జయరాం,ఎమ్మిగనూరు ఈరన్న,ఆనంద్,రంగన్న,మల్లికార్జున ,మంత్రాలయం నరసన్న,నరసప్ప,కోడుమూరు ప్రకాశం,నందవరం రాజు,రాజప్ప,కర్నూలు మద్దిలేటి, పెద్దకడుబూరు నరసింహులు, రామాంజనేయులు,వెంకన్న,రంగస్వామి తదితరులు పాల్గొన్నారు.

# ఇస్లాం మత మహనీయుల త్యాగాలకు ప్రతీక బక్రీద్



**నందవరం, జూన్ 17, ప్రభాతవార్త:** ఇస్లాం మత మహనీయుల త్యాగాలకు ప్రతీకగా నిలిచే ఈద్‌ఉల్‌అజాహ్ పండుగ అని ప్రతి ఏడాది ముస్లీం సోదరులు భక్తి శ్రద్ధలతో జిల్ హజ్ నెలలో చంద్రదర్శనమైన 11వ రోజు ముస్లీం సోదరులు ఈద్ ఉల్ అజాహ్ పర్వదినాన్ని ఘనంగా జరుపుకుంటారని తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు దేశాయ్ గురురాజరావు అన్నారు. సోమవారం బక్రీద్ పండుగను పురస్కరించుకొని ఆయన ఈద్గా దగ్గరకు వెళ్లి ముస్లీం కుటుంబాలకు పండుగ శుభాకాంక్షలుతెలిపారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ మానవ లోకానికి జాతి మత బీద, గొప్ప బేదాలను వీడి ప్రేమానురాగాలను పెంపొందించి ఆత్మీయతకు, ఆదరణకు ప్రత్యేకంగా నిలిచేదే బక్రీద్ పండుగ అనా న్నరు. ప్రపంచ వ్యాప్తంగా ఈపండుగను ముస్లీంలు అత్యంత భక్తీ శ్రద్దలతో జరుపుకునే ఈపండుగను ఈద్ ఉల్ అజా అని కూడ అంటారన్నారు. దైవం నిర్ణయించి పరీక్షల్లో కన్న కొడుకు ప్రాణాలను బలిఇచ్చేందుకు సిద్దపడిన మహనీయులు హజరత్ ఇబ్రహీం ఖలీలుల్లా అలై హివ సలాం త్యాగానికి గుర్తుగా ప్రపంచవ్యాప్తంగా ముస్లీం సోదరులు అత్యంత భక్తిశ్రద్దలతో బక్రీద్ పండుగను జరుపుకుంటారన్నారు. ఈకార్యక్రమంలో ముస్లీం కుల పెద్దలు పాల్గొన్నారు.

# పవన్‌కళ్యాణ్ త్యాగాల ఫలితమే ఎన్‌డిఏ ప్రభుత్వం ఏర్పాటు



**మంత్రాలయం,జూన్ 17,ప్రభాతవార్త:** జనసేన పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు,రాష్ట్ర ఉపముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్ త్యాగాల ఫలితంగానే రాష్ట్రంలో ఎన్‌డిఏ ప్రభుత్వం ఏర్పడిందని జనసేన పార్టీ నియోజకవర్గ ఇంఛార్జ్ లక్ష్మణ్ణ అన్నారు.సోమవారం మంత్రాలయంలో పాత్రికేయుల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైసిపి అరాచక పాలనను అంతమొందించాలన్న లక్ష్యంతో టిడిపి.బిజెపి పార్టీలను ఏకంచేసి,తాను సీట్లను తగ్గించుకొని ఎన్‌డిఏ ప్రభుత్వం వచ్చేవిధంగా పవన్‌కళ్యాణ్ చేశారన్నారు.త్వరలోనే నియోజకవర్గంలోని నాలుగు మండలాల అధ్యక్షులను ఎన్నుకుంటామన్నారు.రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో జనసేన పార్టీ ఎక్కువ స్థానాలు గెలిచేవిధంగా చేస్తామన్నారు.ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు చిన్న,సుమిత్ర,రమేష్,తిక్కయ్య, ఈరెడ్డి, వెంకటేష్,ముని,అబ్రహం,వెంకటేష్,నరసింహ తదితరులు పాల్గొన్నారు.

# ప్యాపిలిలో ఘనంగా బక్రీద్ పండుగ వేడుకలు



**ప్యాపిలి జూన్17(ప్రభాతవార్త):** ప్యాపిలి పట్టణంలోని ఈద్గాలో సోమవారం ముస్లీం సోదరులు బక్రీద్‌ను పురస్కరించుకుని ప్రత్యేక ప్రార్ధనలను నిర్వహించారు. బక్రీద్‌ను పురస్కరించుకుని ఉదయమే లేచి నూతన వస్త్రాలను ధరించి పిల్లలతో పాటు కలిసి ఈద్గా మసీదుకు చేరుకుని మతగురువు ఆద్వర్యంలో ముస్లీం సోదరులు ప్రత్యేక ప్రార్థనలు చేశారు. చిన్న, పెద్ద,ధనిక,పేద అనే తారతమ్యం లేకుండ పరస్పరం ఆలింగనం చేసుకుని పరస్పరం బక్రీద్ శుభాకాంక్షలు చెప్పుకునా న్నరు. బక్రీద్ పండుగను జరుపుకుంటున్న ముస్లీం సోదరులు హిందువులు శుభాకాంక్షలు తెలిపారు. బక్రీద్ సందర్భంగా ఎటువంటి సంఘటనలు జరగకుండ పోలీసులు బందోబస్తును నిర్వహించారు.

# అన్నదాతల అభ్యున్నతికి ప్రభుత్వం పెద్దపీట- ఎమ్మెల్యే



**జూపాడుబంగ్లా, జూన్ 17 ప్రభాతవార్త :** రాష్ట్ర ప్రభుత్వం రైతులను రాజు చేయాలనే ఉద్దేశ్యంతో వారిఅభ్యున్నతికి పెద్దపీట వేస్తుందని ఎమ్మెల్యే జయసూర్య అన్నారు. స్థానిక గ్రామ సచివాలయ అవరణలో సోమవారం వ్యవసాయశాఖ అద్వర్యలంలో ఏర్పాటు చేసిన సబ్సిడీ విత్తనాల కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొని విత్తనాలను రైతులకు పంఘిణీ చేశారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ కెసి కెనాల్ రైతాంగానికి రెండు కారులకు సాగునీరు అందిస్తామన్నారు. రాష్ట్రంలో వైసిపి ప్రభుత్వం అస్తవ్యస్థమైన పాలన కొనసాగిందని అయన అరోపించారు. ఈ కార్యక్రమంలో ఎడిఎ విజయ్‌కుమార్, ఏఓ క ృష్ణారెడ్డి, సీనియర్ టిడిపి నాయకులు మాంద్ర సురేంద్రనాదజ రెడ్డి,జిల్లా అధికార ప్రతినిదిజ గిరీశ్వరరెడ్డి, మండల కన్వీర్ కడియం వెంకటేశ్వర్ల యాదవ్, ఎంపిటిసి మోతే వెంకటమ్మ, సర్పంచులు మోటు బాలయ్య, బాలమద్దిలేటి, టిడిపి నాయకులు గుండ్రెడ్డి మోహన్‌రెడ్డి, నారాయణ రెడ్డి, మాజీ సర్పంచ్ రవికాంత్, పిక్కిలి శ్రీనివాసులు, రవియాదవ్, క ృష్ణయ్య యాదవ్ ,జంగాలపెద్దన్న, వెంకటేశ్వరరావు(బాబు),సుధాకర్, శివరామిరెడ్డి, క ృష్ణా రెడ్డి,శేఖర్‌గౌడు, శ్రీనివాసగౌడు పాల్గొన్నారు.

# వైసీపీ కార్యకర్త కుటుంబాన్ని పరామర్శించిన మాజీ ఎంపీ



**నందవరం, జూన్ 17, ప్రభాతవార్త:** వైఎస్సా ర్‌సీపీ ఓటమిని తట్టుకోలేక జగన్ సీఎం కాలేదనే బాధతో నందవరం మండల పరిధిలోని కనకవీడు గ్రామంలో వైఎస్సార్‌సీపీ కార్యకర్త మాల మల్లయ్య 4వ తేదిన సాయంత్రం గుండెపోటుతో మరణించారన్న విషయం తెలుసుకున్న ఎమ్మిగనూరు నియోజవర్గ వైసీపీ సమన్వయకర్త మాజీ ఎంపీ బుట్టా రేణుక సోమవారం మండల కనీ ్వనర్ జె శివారెడ్డి గౌడ్, ఆగ్రామ నాయకుడు జిల్లా ప్రధాన కార్యదర్శి కె లక్ష్మీకాంత్‌రెడ్డిలతో కలిసి మృతిచెందిన మాల మల్లయ్య కుటుంబాన్ని ఆమె పరామర్శించారు. ముందుగా ఆయన చిత్రపటానికి పూల మాలలు వేసి రెండు నిమిషాలు మౌనం పాటిస్తు ఘన నివాళ్లు అర్పించారు. ఆయన కుటుంబ సభ్యులకు వైసీపీ పార్టీ తరుపున ఆర్థికసాయం అందజేశారు. ఈసందర్భంగా ఆమె బాధిత కుటుంబ సభ్యులకు మనోధైర్యం అందించారు. వైసీపీ పార్టీ అన్నివిధాలుగా అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ఈకార్యక్రమంలో వైసీపీ నేత బుట్టా ప్రతుల్, వైఎస్సార్‌సీపీ నియోజకవర్గ బిసిసెల్ అధ్యక్షులు వీరుపాక్షిరెడ్డి, మాజీ ఎల్‌ఎల్‌సి డైరెక్టరు గడ్డం నారాయణరెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి పేట శ్రీనివాసరెడ్డి, వెంకటేశ్వర్‌రెడ్డి, బాపురం నరహరిరెడ్డి, చిన్నరాముడు, మండల నాయకులు కనకవీడు గ్రామ సర్పంచ్ మద్దేశ్వరీ, వెంకటరాముడు, పెద్ద ఈరన్న, గ్రామ నాయకులు, కార్యకర్ ్తలు అభిమానులు పాల్గొన్నారు.

# అన్ని గుణాలకన్నా దాణగుణమే ఉత్తమం

:-టిడిపి ఇంఛార్జ్ నల్లగౌను రాఘవేంద్రరెడ్డి



**మాధవరం(మంత్రాలయం),జూన్ 17,ప్రభాతవార్త:** సమాజంలో అన్నిగుణాల కన్నా దాణగుణమే ఉత్తమమైనదని మంత్రాలయం నియోజకవర్గ టిడిపి ఇంఛార్జ్ నల్లగౌను రాఘవేంద్రరెడ్డి అన్నారు.సోమవారం ముస్లిం సోదరుల పర్వదినమైన బక్రీద్ సందర్భంగా ముస్లిం సోదురులకు ప్రత్యేక శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వార్థం,అసూయ,రాగద్వేశాలు లేని త్యాగనిరతిని వ్యాపింపజేయడమే బక్రీద్ పర్వదిన ముఖ్య ఉద్దేశమన్నారు.అంతకుముందు ముస్లిం సోదరులు మసీద్‌లో ప్రత్యేక ప్రార్థనలు చేశారు.అదేవిధంగా మండలంలోని అన్ని గ్రామాల్లో ముస్లిం సోదరులు బక్రీద్ పర్వదిన వేడుకలను ఘనంగా జరుపుకున్నారు.ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు రఘునాథ్‌రెడ్డి,రామకృష్ణారెడ్డి,రాకేష్‌రెడ్డి అధిక సంఖ్యలో ముస్లిం సోదరులు ఉన్నారు.

# నేడు డైల్ యువర్ డి.యం.

**నందికొట్కూరు,జూన్ 17,ప్రభాతవార్త:** ఏపిఎస్ ఆర్టీసీ ప్రయాణికులు మరియు పట్టణ ప్రజలు ఈ నెల 18న జరిగే డైల్ యువర్ డి.యం.కార్యక్రమంలో పాల్గొని తమ అమూల్యమైన సలహాలు సూచనలు ఇవ్వాలని ఆర్టీసీ డిపో మేనేజర్ నాగేశ్వర్‌రావు ఓ ప్రకటనో తెలిపారు. మధ్యాహ్నం 12 గంటల నుండి 1గంట వరకు జరిగే డైల్.యువర్.డి,యం.పోన్ నెం. 9959225799 కు చేసి ప్రయాణికులకు మరిన్ని సేవలు, సౌకర్యాలు కల్పించేందుకు సూచనలు ఇవ్వాలని ఆయన తెలిపారు.

# భక్తిశ్రద్ధలతో బక్రీద్ పండుగ



**వెలుగోడు,జూన్ 17,ప్రభాతవార్త:** వెలుగోడు పట్టణంతో పాటు మండంలోని ఆయా గ్రామాలలో సోమవారం ముస్లీంలు అత్యంత భక్తిశ్రద్దలతో బక్రీద్ పండుగను జరుపుకున్నారు. స్తానిక ఈద్గా వద్దకు చేరుకొని ప్రత్యేక ప్రార్ధనలు చేశారు. ఈ సంధర్భంగా మత పెద్దలు ఖురాన్ మరియు బక్రీద్ పండుగ యొక్క త్యాగాలను వివరించారు. ప్రతి ఒక్కరు ప్రపంచ శాంతికి పాటుపడాలని సూచించారు. అనంతరం ఒకరినొకరు ఆలింగనం చేసుకొని పండుగ శుభాకాంక్షలు తెలుపుకున్నారు.

# ఘనంగా బక్రీద్ వేడుకలు



**దేవనకొండ,జూన్ 17,ప్రభాతవార్త :** బక్రీద్ పండుగ వేడుకలు ముస్లిం సోదరులు సోమవారం ఘనంగా జరుపుకున్నారు. ముస్లిం సోదర,సోదరీమణులు నూతన వస్త్రాలు ధరించి ఒకరినొకరు అలింగనం చేసుకుంటూ బక్రీద్ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. చిన్న,పెద్ద తేడా లేకుండా ఈద్గలకు వెళ్లి ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. మతపెద్దలు బక్రీద్ పండుగ విశిష్టతను వివరించారు. కొంతమంది ముస్లిం సోదరులు పేదవారికి దుస్తులు,నగదును దానం చేశారు. ముస్లిం సోదరులు ప్రశాంత వాతావరణంలో పండుగను సంతోషంగా జరుపుకున్నారు.

# మాట ఇచ్చిన తప్పనిదేవిరెడ్డి వైయస్ నగరుకు మోక్షం



**నంద్యాల, హస్పటల్ 17,ప్రభాతవార్త :** ఎన్నికల సమయంలో రాజకీనాలయ నాయకులు ఎన్నో మామీలు, వాగ్దానలు చేస్తుంటారు అ సమయం ముగిసిన వెంటనే వాటిని గాలికి వదలి వేస్తారు కాని ఇక్కడ ఓ నాయకుడు తన తండ్రి విజయానికి కృషి చేయాలని కోరగా ఇక్కడి సమస్యలు చూడాలని అక్కడి ప్రజలు వివరించారు తాము ఎన్నికల్లో విజయం సాదిస్తే సమస్యను మా మానాయుడు చేస్తాడని చెప్పాగా అక్కడే ఉన్న దేరెడ్డి అనే వైయస్ నగరు నాయకుడి ఎన్నికలలో విజయం సాదిస్తేతీరుస్తా ్తని మాట ఇచ్చాడు అందులో బాగంగా సార్వత్రిక ఎన్నికల్లో ఫరూక్ విజయం సాదించడమే కాకుండా ఏకంగా రాౖౖచేస్తాడని చెప్పాగా అక్కడే ఉన్న దేవిరెడ్డి అనే వైయస్ నగరు నాయకుడ ఎన్నికలలో విజయం సాదిస్తేతీరుస్తా ్తని మాట ఇచ్చాడు అందులో బాగంగా సార్వత్రిక ఎన్నికల్లో ఫరూక్ విజయం సాదించడమే కాకుండా ఏకంగా రాష్ట్రమంత్రి ఎన్నికైనారు.దీనితో అక క్కడి నాయకుడు దేరెడ్డి తనసొంత నిదులు వెచ్చి ముళ్లపొదలు, మురికి పూర్తిగా తొలగించే కార్యక్రమానికి శ్రీకారము చుట్టారు.

# పిడుగుపడి మృతిచెందిన కుటుంబాలకు రూ.10లక్షలు ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలి

:- సిపిఐ మండల అధ్యక్షుడు సుల్తాన్



**తుగ్గలి,జూన్ 17,ప్రభాతవార్త :** మండల పరిధిలోని రామలింగయ్య పల్లె గ్రామంలో పిడుగుపాటుకు మృతిచెందిన ఎరుకల సుంకన్న,ఎరుకల కామేశ్వరిల కుటుంబాలకు రాష్ట్ర ప్రభుత్వం రూ.10లక్షలు ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలని సిపిఐ పార్టీ మండల అధ్యక్షుడు సుల్తాన్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా సోమవారం ఆయన మాట్లాడుతూ రామలింగయ్య పల్లెకు చెందిన గొర్రెల కాపర్లు తమ గొర్రెలను చెన్నంపల్లి గ్రామ కొండ సమీపంలో ఆపుకుని ఉన్న వారిపై పిడుగులు పడడంతో కామేశ్వరి,సుంకన్నలు అక్కడికక్కడే మృతిచెందడం జరిగిందన్నారు. వారితో పాటు మరో ఇద్దరికీ తీవ్ర గాయాలయ్యాయని తెలిపారు. నిరుపేదలైన గొర్రెల కాపర్లు పిడుగుపాటుకు మృతిచెందడం చాలా భాదాకరమని అన్నారు. దీంతో ఆయన మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. మృతుల కుటుంబాలకు ప్రభుత్వం రూ.10లక్షలు ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలని,గాయపడిన వారి కుటుంబాలకు మెరుగైన వైద్యం అందించి ఆర్థికంగా అండగా నిలవాలని ఆయన డిమాండ్ చేశారు.

# పారిశుద్ధ్య కార్మికులకు దుస్తులు పంపిణీ



**నంద్యాల టెక్కె, జూన్ 17, ప్రభాతవార్త:** నంద్యాల పట్టణం 38వ వార్డు పరిధిలోని వైఎస్ఆర్.నగర్‌లో సోమవారం మున్సిపాల్టీ పారిశుద్ధ్య కార్మికులకు వార్డు టీడీపీ నాయకులు తాటికొండ బుగ్గరాముడు దుస్తులను పంపిణీ చేశారు. ఈసందర్భంగా బుగ్గరాముడు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ తరుపున నంద్యాల ఎమ్మెల్యేగా ఎన్ఎండీ.ఫరూక్ గెలుపొంది న్యాయశాఖ, మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రిగా బాధ్యతలను స్వీకరించిన సందర్భాన్ని పురస్కరంచుకుని పారిశుద్ధ్య కార్మికులకు దుస్తులు పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. పండుగ పర్వదినాలను పురస క్రరించుకుని పేదలకు దుస్తులు, ఆర్థికంగా తన వంతుగా చేయూత అందిస్తున్నానని, వార్డు ప్రజలకు సేవలందించడంలో ముందుంటానని ఆయన తెలిపారు.

# క్రమశిక్షణతో కూడిన విద్యను అందిస్తున్నాం



**ఆదోనిలీగల్, జూన్17, ప్రభాతవార్త;** నేటి సమాజంలో విద్య ఒక కీలకమైన ఆయుధం లాంటిదని, తమ పాఠశాలలో విద్యార్థులకు క్రమశిక్షణతో కూడిన విద్యను అందిస్తున్నామని సాయిభారతి విద్యా సంస్థల అధినేత బి.సి.దుర్గేష్ వాల్మీకి పేర్కొన్నారు. సోమవారం ఆయన ప్రభాతవార్తతో మాట్లాడుతూ విద్యార్థులు పాఠశాలల్లో ఉపాధ్యాయులు చెప్పే ప్రతి సబ్జెక్టును ఏకాగ్రతతో ఇష్టంతో చదవాలని సూచించారు. విద్య మానవ జీవితానికి ఎంతో ప్రధాన పాత్ర పోసిస్తుందని, అలాంటి విద్య అనే ఆస్థిని సంపాదించుకున్నప్పుడే మానవునికి విలువలు పెరుగుతాయన్నారు. మానవుడు సంపాదించిన ఆస్తులన్నీ సమిసిపోవచ్చు కానీ విద్య అనే ఆస్తి మాత్రం ఊపిరి ఉన్నంతవరకు వెంటనే ఉంటుందన్నారు. క్రమశిక్షణతో విద్యార్థులు సబ్జెక్టుల వారీగా ఇప్పటి నుంచే ఇష్టపడి చదవాల్సిన అవసరం ఉందన్నారు. గతేడాది పది ఫలితాల్లో అద్భుతమైన ఫలితాలు సాధించిన తమ విద్యార్థులకు డైరెక్టర్ దుర్గేష్ అభినందనలు తెలిపారు. ఈ యేడాది కూడా మా పాఠశాల విద్యార్థులు పది ఫలితాల్లో అద్భుతమైన మార్పులు సాధించాలని కోరారు. కానీ సబ్జెక్టులు ఏవైనా ఉంటే ప్రతి విద్యార్థి ఉపాధ్యాయులను అడిగి తెలుసుకుని చదువుకోవాల్సిన అవసరం ఉందన్నారు.

# నీటి ముంపు బాధిత నిరుపేదలకు న్యాయం చేస్తా

# - జిల్లా కలెక్టరు డా.కె శ్రీనివాసులు

**నంద్యాల, జూన్ 17, ప్రభాతవార్త ప్రతినిధి:** శ్రీశైలం ప్రాజెక్టు కింద సర్వం కోల్పోయిన ఆ గ్రామాల్లోని జీవనం సాగిస్తున్న నిరుపేదలకు న్యాయం చేస్తానని నంద్యాల జిల్లా కలెక్టరు డా.కె శ్రీనివాసులు హామి ఇచ్చారు. సోమవారం మాజీ ఎమ్మెల్యే బైరెడ్డి రాజశేఖర్‌రెడ్డి నాయకత్వంలో కొత్తపల్లి మండలం సిద్దేశ్వరం జానలగూడెం, బలపాలతిప్ప గ్రామాల నిరుపేదలు, చెంచు గిరిజనులు నంద్యాల జిల్లా కలెక్టరు డా.కె శ్రీనివాసులను కలెక్టరేట్‌లో కలిసి వినతిపత్రం అందించారు. నీటి ముంపు బాధితుల సమస్యలపై రాజశేఖర్‌రెడ్డి జిల్లా కలెక్టరుకు వివరించగా పోలీస్, ఇరిగేషన్, రెవిన్యూ, పంచాయితీ రాజ్ తదితర అధికారులతో త్వరలో సమావేశం జరిపి పూర్తి వివరాలు సేకరించి నీటి ముంపు గ్రామాల్లోని గ్రామాలను నమ్ముకొని స్థిర నివాసం ఉంటున్నవారికి న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటామని హామి ఇచ్చారు.

# వైభవంగా బక్రీద్ వేడుకలు

**క్రిష్ణగిరి,జూన్17,ప్రభాతవార్త :** మండలంలోని అన్ని గ్రామాల్లో బక్రీద్ పండుగ వేడుకలు ఘనంగా జరిగాయి.బక్రీద్‌ను మత సామరస్యాలకు అతీతంగా సోదరభావంతో జరుపుకున్నారు.ఉదయాన్నే మసీదుకు వెళ్లి ప్రార్థ నలు చేశారు.ఒకరికి ఒకరు ఆలింగనం చేసుకొని శుభాకాంక్షలు తెలియజేశారు. త్యాగానికి ప్రతి రూపంగా నిలిచే ఈ పండుగ రోజున సమస్త మానవాళికి శాంతి చేకూరాలని ప్రార్థించారు.ముస్లిమ్‌లు హిందువులు కూడ ఆలింగనం చేసుకొని శుభాకాంక్షలు తెలియజేసి మతసామ రస్యానికి ప్రతీతంగా నిలిచారు.

# త్యాగాలకు ప్రతీక బక్రీద్

## ఘనంగా ఈద్ ముబారక్ వేడుకలు..



**కోసిగి, జూన్ 17, ప్రభాతవార్త :** మానవుడు చేసిన పాపాలకు ప్రతి ఫలంగా దేవుడు తన ప్రాణాన్ని త్యాగం చేయడమే బక్రీద్‌గా నిలిచిందని, ఇందు కోసం ప్రతి ముస్లీం త్యాగం చేసేందుకు ముందుకు రావాలని ముస్లీం మత గురువు జాకీర్ మౌలానా అన్నారు.. సోమవారం ముస్లీం సోదరులు బక్రీద్ పండుగను ఘనంగా జరుపుకున్నారు.. ముందుగా ఉదయానే వారి వారి మసీద్‌లకు వెళ్లి ప్రత్యేక నమాజ్‌లు చేసారు. అనంతరం గ్రామ శివార్లో ఉన్న ఈద్గ్‌కు మూకుమ్మడిగా వెళ్లి బక్రీద్ ప్రార్థనలు చేసారు. ఈ సందర్భంగా ఈద్గ్‌లో ఏర్పాటు చేసిన ప్రత్యేక ప్రార్థనలో మౌలానా ప్రసంగిస్తూ దేవుడు తన స్వరూపంలో చేసిన మానవులను పరీక్షించడం కోసం ఇబ్రహీం కుమారుడు ఇస్మాయిల్‌ను బలిగా ఇవ్వాలని కోరగా ఏన్నో ఏళ్లకు లేకలేక జన్మించిన ఒక్క కుమారుడిని దేవుడికి బలిగా ఇవ్వడానికి ఇబ్రహీం సిద్ధం కావడంతో దేవుడు ఆ బలిని నిలుపుదల చేసి తన కుమారుడకి బదులుగా బలిష్టమైన ఒక బకరా(గొర్రె)ను ఇవ్వడం జరిగిందన్నారు.. దీంతో తాను పెట్టిన పరీక్షలో ఇబ్రహీం గెలిచాడని, ఇస్మాయిల్‌కు బలిగా పొట్టేళ్లను బలిగా ఇవ్వడంతోనే ఈద్ చేసుకున్న దీనినిబకరా ఈద్(బక్రీద్)గా పిలిచారని వివరించారు. అలాగే దైవ గ్రంథమైన ఖురాన్‌ను భక్తి శ్రద్ధలతో పఠిస్తే సర్వపాప ములు తొలగిపోతాయని సూచించారు. అనంతరం ఒకరినొకరు ఆలింగనం చేసుకుంటూ ఈద్ ముబారక్ శుభాకాంక్షలు తెలుపుకున్నారు..ఇళ్లకు చేరుకున్న ముస్లీంలు ఖుర్బానీ కోసం ముందుగానే సిద్ధం చేసుకున్న జంతువును బలిగా ఇచ్చిఆ మాంసాన్ని మూడు భాగాలు చేసి పేదలకు, ఇతరులకు, తన స్నేహితుల కు అందించి ఖుర్బానీ చేసుకుని సంతోషాలమధ్య బక్రీదును జరుపుకున్నారు. ఈ పండుగ సందర్భంగా రాజకీయ పార్టీలకు చెందిన నాయకులు హాజరు కాకపో వడం విశేషం. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా పోలీసు బందోబస్తును ఏర్పాటు చేసారు..

# కేంద్ర కరువు బృందానికి నివేదికలు సిద్ధం చేయండి

**- జిల్లా కలెక్టరు డా.కె శ్రీనివాసులు**



**నంద్యాల, జూన్ 17, ప్రభాతవార్త ప్రతినిధిః** ఈనెల 20 తేదిల్లో కేంద్ర కరువు బృందం జిల్లాలో పర్యటించనున్న నేపథ్యంలో కరువుకు సంబంధించి 12 మండలాల్లో జరిగిన నష్టాన్ని స్పష్టంగా అర్థమయ్యే రీతిలో వ్యహారించేందుకు నివేదికలు సిద్ధం చేయాలని జిల్లా కలెక్టరు డా.కె శ్రీనివాసులు సంబంధిత అధికారులను అదేశించారు. సోమవారం కరువు బృంద పరిశీలకుల పర్యటనపై జాయింట్ కలెక్టరు టి రాహుల్‌కుమార్‌రెడ్డితో కలిసి సంబంధిత అధికారులతో టెలికాన ఫ్రరెన్స్ నిర్వహించారు. ఈసందర్భంగా డా.కె శ్రీనివాసులు మాట్లాడుతూ గత రబిలో 12 మండలాల్లో నెలకొన్న కరువు పరిస్థితులను తెలుసుకునే నిమిత్తం కేంద్ర ప్రభుత్వానికిచెందిన ఇంటర్ మిని స్ట్రిరియల్ ఈనెల 20 తేదిల్లో ఉయ్యలవాడ, దొర్నిపాడు, కోవెలకుంట్ల మండలాల్లో పర్యటిస్తుందన్నారు. ప్రధానంగా దెబ్బతిన్న పంటలకు సబంధిత స్పష్టమైన రీతిలో మండలానికి నాలుగైదు ఫోటోలతో పాటు నివేధికలు సిద్ధం చేయాలని జిల్లా వ్యవసాయ అధికారిని అదేశించారు. అలాగే పశుగ్రాస కొరతపై పశుసంవర్ధకశాఖ ప్రకటించిన కరువు మండలాల్లో కూలీలకు కల్పించిన పనులపై గ్రామ గ్రామాల్లో నీటి రవాణాపై గ్రామీణ నీటి సరఫరా నీటి లభ్యతను బట్టి రబీలో సాగుకు సరఫరా చేసిన సాగునీటి వివరాలను ఇరిగేషన్ భూగర్భ జల శాఖలకు సంబంధించిన అధికారులు నివేధికలను పవర్ పాయింట్ ప్రజేంటేషన్ ద్వారా వివరించేందుకు సిద్ధంగా ఉండాలని కలెక్టరు అదేశించారు. సంబంధిత మండలాల్లో దెబ్బతిన్న పంటలు, తాగునీరు, సాగునీరు సమస్యలు తదితర కరువుకు సంబంధించిన స్పష్టమైన ఫోటోలను ఫోటో ఎగ్జిబిషన్ ద్వారా ప్రదర్శించాలన్నారు. రైతులతో ముఖాముఖీ ఇతర అనుబంధశాఖల అధికారులతో సమన్వయం రూట్‌మ్యాప్ తదితర అంశాలపై నివేధికలు తయారుచేసి మంగళవారం ఉదయం జరిగే సమావేశానికి తీసుకురావాలని సంబంధిత అధికారులను కలెక్టరు అదేశించారు. కేంద్ర బృంద సభ్యుల వివరాలు వారికి కేటాయించిన లైజన్ అధికారులు కూడ కరువు పరిస్థితులపై పూర్తి స్థాయి అవగాహన ఉండి బృందానికి వివరించేలా సిద్ధంగా ఉండాలని కలెక్టరు సూచించారు. ఈటెలికాన్ఫరెన్స్‌లో జేసి, డిఆర్వో పద్మజ, వ్యవసాయ అనుబంధశాఖల అధికారులు పాల్గొన్నారు.

## కొలనుభారతి క్షేత్రంలో భక్తుల సందడి



**కొత్తపల్లి, జూన్17, ప్రభాతవార్త :** మండంలోని కొలనుభారతి క్షేత్రంలో సోమవారం భక్తుల సందడి నెలకొంది. కొలనుభారతి అమ్మ వారికి జ్యేష్ఠమాసం శుక్లపక్షము గ్రీష్మఋతువు ఏకదశి సోమవారం ఆలయ అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవారికి చారఘోషిణి నది జలాలతో జలాభిషేకం, కుంకుమార్చన, పుష్పార్చన, మంగళహారతి వంటి ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మవారిని ప్రత్యేకంగా అలంకరించారు. వేసవి సేలవులు ముగియడంతో భక్తులు సుదూర ప్రాంతాలనుంచి వచ్చి భక్తులు అమ్మవారిని దర్శించుకుని అమ్మవారికి కాయ, కర్పూరము సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు .అనంతరం సప్తశివాలయాలను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం చిన్నారులకు వారి తల్లిదండ్రులు ఆలయ అర్చకుల సమక్షంలో బీజాక్షరాలు దిద్దించి 42 మంది చిన్నారులకు అక్షరాభ్యాసకార్యక్రమం నిర్వహించారు.

## త్యాగానికి ప్రతీక బక్రీద్ పండుగ

**:- ఆలూరు ఎమ్మెల్యే బూసినే విరుపాక్షి**




**ఆలూరు, జూన్ 17, ప్రభాతవార్త :** త్యాగానికి ప్రతీక బక్రీద్ పండుగ అని ఆలూరు వైసిపి ఎమ్మెల్యే బూసినే విరుపాక్షి అన్నారు. సోమ వారం ఎమ్మెల్యే విరుపాక్షి మాట్లాడుతూ ఆలూరు నియోజక వర్గం లోని ముస్లిం మైనార్టీ సోదర, సోదరీమణులకు బక్రీద్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. త్యాగం, సహనం, ఐకమత్యానికి ప్రతీక బక్రీద్ పండుగ నిలుస్తుందన్నారు. దైవప్రవక్త ఇబ్రహీం స్పూర్తితో ప్రజలు సత్యం, ధర్మం, న్యాయం, త్యాగం, సహనం, పరోపకారం, భాద్యతభావం అలవరచుకోవాలని కోరారు. దేవుడి దయతో ప్రజలం దరు ఆరోగ్యంగా సుఖసంతోషాలతో జీవించాలని ఆకాంక్షించారు. ప్రజలందరికి అల్లా ఆశీస్సులు ఎల్లప్పుడు ఉండాలని కోరారు. ఆలూరు నియోజకవర్గంలో ఎల్లప్పుడు మత సామరస్యం వెల్లివెరియాలని పేర్కొన్నారు. అలాగే మండల పరిధిలోని మొలగవల్లి, పెద్దహోతూరు, కమ్మరచేడు, ముద్దనగేరి, అరికెర, ఆలూరు తదితర గ్రామాల్లో ముస్లిం సోదరులు బక్రీద్ పండుగను ఘనంగా జరుపుకున్నారు. ఉదయాన్నే ఊరేగింపుగా ఈద్గ వద్దకు వెళ్లి ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. అనంతరం ఒకరినొకరు అలింగనం చేసుకుని బక్రీద్ శుభాకాంక్షలు తెలుపుకున్నారు.

## వైసిపి నుండి టిడిపిలోకి పెరుగుతున్న వలసలు



**ఆదోని, జూన్ 17, ప్రభాతవార్త :** తెదేపా, బిజెపి, జనసేన కూటమి అధికారంలోకి రావడంతో వైసిపి నుండి టిడిపిలోకి వలసలు పెరుగుతున్నాయి. సోమవారం పట్టణంలో టిడిపి ఇంచార్జ్, టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు మీనాక్షినాయుడు సమక్షంలో ఇందిరానగర్ టిడిపి ఇంచార్జ్ అడ్వకేట్ ఐసి రామకృష్ణ ఆద్వర్యంలో ఇందిరానగర్ మాజీ కౌన్సిలర్ నాగరాజు, కెడిసిఎంఎస్ మేస్త్రి కృష్ణతో పాటు 50కుటుంబాలు వైసిపి నుండి టిడిపిలో చేరడం జరిగింది. పార్టీలో చేరిన వారికి టిడిపి ఇంచార్జ్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు మీనాక్షినాయుడు టిడిపి కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా మీనాక్షినాయుడు మాట్లాడుతూ పార్టీలో కష్టపడి పనిచేసిన వారికి సముచిత స్థానం లభిస్తుందన్నారు. కావున ప్రతిఒక్కరు కష్టపడి పనిచేసి పార్టీని బలోపేతానికి కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో తెదేపా సీనియర్ నాయకులు మాభాషా, వలి, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మంత్రి లోకేష్‌ను కలిసిన రమేష్



**నందికొట్కూరు, జూన్ 17, ప్రభాతవార్త:** రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్‌ను సోమవారం ఏఐటియుసి రాష్ట్ర కార్యదర్శి ఎం.రమేష్ మంగళగిరిలో మంత్రి క్యాంప్ కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిశారు. కార్మికుల సమస్యలు పరిష్కారించాలని కోరుతు వినతి అందజేశారు.

# చంద్రబాబు విప్లవాత్మక నిర్ణయాలపై ప్రజల హర్షం

**జూపాడుబంగ్లా, జూన్ 17 ప్రభాతవార్త :** ఎన్నికల్లో ఇచ్చిన హామీని నిలబెట్టుకుంటూ ముఖ్యమంత్రి హోదాలో నారా చంద్రబాబు నాయుడు మెగా డిఎస్సీ ఫైల్‌పై మొదటి సంతకం చేయడంతో రాష్ట్రంలో వున్న నిరుద్యోగుల నుంచి హర్షం వ్యక్తం అవుతుందని నందికొట్కూరు నియోజకవర్గం ఎమ్మెల్యే గిత్త జయసూర్య అన్నారు. మండల కేంద్రమైన జూపాడుబంగ్లాలో సోమవారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ ఎన్‌డిఎ కూటమీ అధికారంలోకి రాగానే మెగా డిఎసీ్స ఫైల్ పై మెదటి సంతకం చేస్తానని చంద్రబాబు నాయుడు ఎన్నికల్లో ఇచ్చిన హామీని నిలబెట్టుకుంటూ 16,347 డిఎస్సీ పోస్టులు భర్తీకి మెదటి సంతకం చేయడం చాల గొప్ప విషయమన్నారు. అలాగే ప్రజల ఆస్తులకు భద్రత కల్పించేందుకు ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దుపై రెండో సంతకం చేయడంతో రైతులు, ప్రజల కళ్లలో ఆనంద భాష్పాలు వెల్లువెత్తున్నాయన్నారు. సామాజిక భద్రత పెన్షన్లు రూ 4 వేలకు పెంచుతూ మూడో సంతకం చేయడంతో అవ్వాతాతలు తమ పెద్ద కొడుకుగా చంద్రబాబునాయుడును ఆశీర్వదిస్తున్నారన్నారు. ముఖ్యంగా అన్నా క్యాంటీన్ల ఏర్పాటుపై 4 వ సంతకం చేయడంతో అర్థాకలితో అలమటిస్తున్న వారు చంద్రబాబును ధీవిస్తున్నారన్నారు. నైపుణ్య గణనపై 5 వ సంతకం చేసి నిరుధ్యోగ యువత భవిష్యత్తుకు భరోసా ఇచ్చారన్నారు. అదే విధంగా రైతులు, విద్యార్థులు, ముఖ్యంగా మహిళలకు ఇచ్చిన హామీలను సిఎం చంద్రబాబునాయుడు తప్పక నెరవేరుస్తారన్నారు. సిఎంగా భాద్యతలు చేపట్టిన మొదటి రోజే పలు విప్లవాత్మక నిర్ణయాలు తీసుకోవడం పట్ల ప్రజలంతా హర్షం వ్యక్తం చేస్తున్నారన్నారు. ఎన్‌డిఎ ప్రభుత్వ సారదజ్యంలో రాష్ట్రం అన్ని విధాలుగా అభివృద్ది దిశగా ముందుకు సాగుతుందన్నారు. రాష్ట్ర ప్రజల ఆకాంక్షల మేరకే ప్రభుత్వ పాలన సాగుతుందన్నారు. తంగడంచలో నిలిచిపోయిన జైయిన్ ఇరిగేషన్ పరిశ్రమకు పూర్వ వైభవం తెస్తామన్నారు. అదే విధంగా గత టిడిపి హయంలో చేపట్టిన సీడ్‌పార్కును సిఎం



దృష్టికి తీసుకెళ్లి వాటిని పున :ప్రారంభించేందుకు కృషి చేస్తామన్నారు. అదే విధంగా తాను ఎమ్మేల్యేగా ప్రమాణస్వీకారం చేసిన వెంటనే కెసి కెనాల్ అధికారులతో కలిసి కెసి కెనాల్ వెంట పర్యటించి నీటి పారుదలకు ఎక్కడెక్కడైతే తూములు అవసరమో అక్కడ వాటి నిర్మాణాలు చేపట్టడం జరుగుతుందని రైతులకు హామీ ఇచ్చారు. పంటలకు గిట్టుబాటు ధర కల్పించి రైతులను ఆదుకుంటామన్నారు. అదే విధంగా మొక్క జోన్న విత్తనాలను సబ్సిడీపై రైతులకు అందించేందుకు కృషిచేయడం జరుగుతుందన్నారు. ఎన్నికల్లో తనను అత్యధికగా మెజార్టీతో గెలిపించిన ఓటరు దేవుళ్ళకు, తన గెలుపు కోసం అహర్నిశలు కష్టపడి పనిచేసిన నాయకులకు, కార్యకర్తలకు ఈ సందర్భంగా ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ టిడిపి నాయకులు మాండ్ర సురేంద్రనాథ రెడ్డి, జిల్లా అధికార ప్రతినిధి గిరీశ్వరరెడ్డి, మండల కన్వీనర్ కడియం వెంకటేశ్వర్ల యాదవ్, ఎంపిటిసి మోతే వెంకటమ్మ, సర్పంచులు మోటు బాలయ్య, బాలమద్దిలేటి, టిడిపి నాయకులు గుండ్రెడ్డి మోహన్‌రెడ్డి, నారాయణ రెడ్డి, మాజీ సర్పంచ్ రవికాంత్, పిక్కిలి శ్రీనివాసులు, రవియాదవ్, కృష్ణయ్య యాదవ్, జంగాలపెద్దన్న, వెంకటేశ్వరరావు(బాబు), సుధాకర్, శివరామిరెడ్డి, కృష్ణా రెడ్డి, శేఖర్‌గౌడు, శ్రీనివాసగౌడు తదితరులు పాల్గొన్నారు.

## నీటిముంపు బాధితులకు న్యాయం చేయండి





**కొత్తపల్లి, జూన్17, ప్రభాతవార్త :** మండలంలోని ఆయా గ్రామాల నీటీ ముంపు బాధితులకు న్యాయం చేయాలని నందికొట్కూర్ మాజీ ఎమెమ్మెల్యే బైరెడ్డి రాజశేఖర్ రెడ్డి కొరారు. సోమవారం నంద్యాల పట్టణంలోని కలెక్టర్ కార్యలయం నందు నీటిముంపు బాధితులతో కలిసి కలెక్టర్ శ్రీనివాసులుకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలం లోని సిద్ధేశ్వరం, జానాలగూడెం, బలపాలతిప్ప గ్రామాల పేద ప్రజలు, రైతులు శ్రీశైలం ప్రాజెక్ట్ నిర్మాణంలో ఇల్లు, భూములు కోల్పోయిన ఆ అటవీ ప్రాంతంలోనే బ్రతుకు జీవనం సాగిస్తున్నారన్నారు. వారిలో కొంత మందికి నష్టపరిహారం అందలేదన్నారు. వారికి తగిన న్యాయం చేయాలని కలెక్టర్‌ను కోరామన్నారు. స్పదించిన కలెక్టర్ నీటిముంపు బాధితులకు తగిన న్యాయం చేస్తామని హామి ఇచ్చారు. త్వరలోనే సంబందిత ఉన్నత అధికారులతో సమావేశం ఏర్పాటుచేసి పూర్తి వివరాలు సేకరించి న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటామని కలెక్టర్ శ్రీనివాసులు హామి ఇచ్చారు.

## ఎన్నికలో పకడ్బందీగా విధులు నిర్వహించిన పోలీసులకు ప్రశంసలు



**ఆత్మకూరు జూన్17, ప్రభాతవార్త:** మే 13వతేదిన జరిగిన సార్వత్రిక సామాజిక ఎన్నికల్లో ఆత్మకూరు పోలీసు సబ్ డివిజన్ పరిధిలో పకడ్బందీగా విధులు నిర్వహించిన సిఐ, ఎస్ఐలకు డిఎస్పీ శ్రీనివాసరావుకు నంద్యాల జిల్లా ఎస్పీ రఘువీర్‌రెడ్డి చేతుల మీదుగా ప్రశంస పత్రాలను అందుకున్నారు. నందికొట్కూరు, శ్రీశైలం, నియోజకవర్గాల పరిధిలోని ఆత్మకూరు పోలీసు సబ్ డివిజన్ పరిధిలో శాంతిభద్రతాలకు ఎలాంటి అవాంచనీయ సంఘనటలు తలెత్తకుండా డిఎస్పీ శ్రీనివాసరావు పర్యవేక్షణలో ప్రశాంతంగా ఎన్నికలను ముగ్గింపు చేశారు. సబ్ డివిజన్ పరిధిలో హోంగార్డు నుంచి ఉన్నతస్థాయి అధికారుల వరకు పోలింగ్ బూత్‌ల వద్ద పకడ్బందీగా బందోబస్తూ నిర్వహించి ఎన్నికల కౌంటింగ్‌ను కొనసాగించారు. పోలీసులు చేసిన సేవలను గుర్తించి నంద్యాల ఎస్పీ చేతుల మీదుగా ఆత్మకూరు అర్బన్ సిఐ లక్ష్మినారాయణ, రూరల్ సిఐ నాగభూషన్, ఎస్ఐ వెంకటనారాయణరెడ్డిలతో పాటు పాములపాడు, కొత్తపల్లి, వెలుగోడు, పలు పోలీసు స్టేషన్‌ల సిఐ, ఎస్ఐలు జిల్లా ఎస్పీ చేతుల మీదుగా ప్రశంసల పత్రాలను అందుకున్నారు.

## మద్దిలేటి స్వామిని దర్శించుకున్న మంత్రి బీసీ



**బేతంచెర్ల, జూన్ 17, ప్రభాతవార్త ః** ప్రముఖ వైష్ణవి పుణ్యక్షేత్రమైన శ్రీమద్దిలేటి లక్ష్మీనరసింహస్వామి శ్రీమహాలక్ష్మీ సమేత స్వామివారిని రాష్ట్ర రోడ్డు భవనాల శాఖ మంత్రి బీసీ జనార్ధన్‌రెడ్డి సోమవారం దర్శించుకున్నారు. మంత్రికి స్వామివారు ఇంటిఇలవెలుప్కావడంతో కుటుంబ సమేతంగా స్వామివారి దర్శనానికి రావడం జరిగింది. ఆలయ ఈఓ దేవాదాయశాఖ ఉప కమిషనరు రామాంజనేయులు ఆలయ మర్యాదలతో, పూర్ణకుంభంతో వేదపండితులు, ప్రధాన అర్చకులు మంత్రికి ఘనస్వాగతం పలికారు. అనంతరం స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి శేషవస్త్రాలను జ్ఞాపికను అందజేస్తు స్వామివారి ఆశీర్వచనాలను మంత్రికి వేదపండితులు అర్చకులు అశీర్వవచనాలుచేశారు. ఆలాగే శ్రీమహాలక్ష్మీ అమ్మవారి వద్ద మంత్రి కుటుంబ సభ్యులతో కలిసి కుంకుమార్చన చేయడం జరిగింది. ఆలయ అభివృద్ధి గురించి మంత్రి ఈఓతో ఆరాతీయడం జరిగింది. మంత్రితో పాటు ఆయన సతీమణి బీసీ ఇంద్రారెడ్డి, కుటుంబ సభ్యులు ఉన్నారు.

## మృతుల కుటుంబాలకు అండగా ఉంటాం..!

**:- అంత్యక్రియలకు ఆర్థిక సహాయం అందజేత..**

**:- కర్నూలు ఎంపి బస్తిపాటి నాగరాజు**



**తుగ్గలి, జూన్ 17, ప్రభాతవార్త :** మండల పరిధిలోని రామలింగయ్యపల్లి గ్రామానికి చెందిన గొర్రెలకాపర్లు పిడుగు పడి ఇద్దరు మృతిచెందడం జరిగింది. మృతుల కుటుంబాలను స్థానిక టిడిపి నాయకుడు జడ్‌పిటిసి మాజీ చైర్మన్ బత్తిన వెంకట్‌రాముడు, ఆ గ్రామ సర్పంచ్ గౌరవ సలహాదారుడు వెంకటపతి, మాజీ ఎంపిపి కొమ్ము వెంకటేశ్వర్లుతో కలిసి కర్నూలు పార్లమెంట్ సభ్యులు బస్తిపాటి నాగరాజు పరామర్శించి మృతదేహాలపై పూలమాలలు వేసి నివాళులర్పించి మృతుల కుటుంబాలకు తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. అంత్యక్రియ ఖర్చులకు తక్షణ సహాయం కింద మృతుల కుటుంబాలకు రూ.20వేలు అందచేశారు. ఈ సందర్భంగా ఎంపి బస్తిపాటి నాగరాజు మాట్లాడుతూ గొర్రెల కాపర్లు ఇద్దరు పిడుగుపాటుకు బలికావడం చాలా భాదాకరమన్నారు. దీంతో మృతుల కుటుంబాలకు రాష్ట్రప్రభుత్వం అన్నివిధాలుగా అండగా ఉంటుందన్నారు. వర్షాకాలంలో పొలాలకు వెళ్లే రైతులు, కూలీలు జాగ్రత్తగా ఉండాలని సూచించారు. ప్రకృతి వైపరీత్యంతో జరిగిన ఈ ఘటనను జిల్లా ఉన్నతాధికారులతో చర్చించి మృతుల కుటుంబాలకు రాష్ట్ర ప్రభుత్వం నుంచి ఆర్థిక సహాయ, సహకారాలు అందేలా చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు వెంకటస్వామి, మాభాషతో పాటు పలువురు నాయకులు, కార్యకర్తలు, ఆయా శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## బిజినవేముల రాజకీయం

**మూడు సంవత్సరాలు కక్ష సాదింపు తాగునీటిలో రాజకీయం**

**మారిన ప్రభుత్వం 12 రోజుల్లో మోక్షం**



**బిజినవేముల(కోవెలకుంట్ల), జూన్ 17, ప్రభాతవార్త :** రాజకీయాలు పల్లెల్లో చాలా పరిణామాలకు దారి తీస్థాయి. ఇక్కడ నుండే కక్షలు కార్పన్యాలు అరంభం అవుతాయి. దేశానికి పల్లె సీమలు పట్టుకొమ్మలంటారు కాని పౌరుషానికి పంతాలకు, కక్షలకు అజ్యం పోసేది ఇక్కడి నుండే.. ఇక్కడ అరంభమైయ్యే పంతాలు చివరకు ఎక్కడి వరకు పోతాయే ఎవరి తెలియదు. గ్రామస్థాయిలో నెల కొన్న మనస్పర్ధలు చివరికి అ గ్రామంలో ఉండే సామాన్యులపై కూడా పడతాయి. ఇక్కడ చివరకు జీవవించడానికి అతిముఖ్యమైన జలం కూడా వారి పాలనలో వైసిని దాని వద్దకు వెల్లవద్దకు మేము వైసే దాని వద్దనే మీ దామార్తి తీర్చుకోవాలనే స్థాయికి చేరుకున్నాయి. అలాంటి సంఘటనే బిజినవేముల గ్రామంలో చోట చేసుకోగా ప్రభుత్వం మారడముతో మూడగు సంవత్సరాల నుండి మూత పడ్డ శుద్దజల కేంద్రము ఏకంగా 12 రోజుల్లో ఇక్కడ ఓ నాయకుడి చోరవతో తిరిగి తెరచుకున్న సంఘటన అదివారము చోటు చేసుకుంది. వివరాలలోకి వెల్లితే కోవెలకుంట్ల మండలంలోని బిజినవేముల గ్రామంల తెలుగు దేశం వైసిపి పార్టిలు చాలా బలంగా ఉన్నాయి. అయితే మొదటి 2014లో బిసి జనార్ధనరెడ్డి శాసన సభ్యుడిగా ఉన్న సమయంలో అక్కడ శుద్ధం జల కేంద్రము నిర్మాణము చేసి అక్కడ అందరికి మిరల వాటర్‌ను అందించారు అయితే 2019లో తెలుగు దేశం పార్గిట ఓటమి చెందడముతో అక్కడ వైసిపి పార్టి మరో శుద్ద జల కేంద్రమును ఏర్పాటు చేసింది. దీనితో తెలుగు దేవం హాయంలో నిర్మాణము చేసిన శుద్ద జల కేం ద్రము పూర్తిగా మూత వేవారు దీనితో మూడు సంవత్సరాలుగా తెలుగు దేశంశుద్ద జలం కేంద్రము మూడ పడింది. అయితే ఇటీవల సార్వత్రికి ఎన్నికల్లో తెలుగు దేశం పార్టి బారీ విజయం అందుకుంది. ఇక్కడి అభ్యర్థి బిసి 25566 ఓట్లు బారీ విజయం సాదించారు. దీనితో బిజినవేముల ఎన్నికల ప్రచారములో చేసిన వాగ్దానమును అక్కడి తెలుగు దేశం నాయకుడు గజ్జల వుశేని బిసి జనార్ధనరెడ్డి సహాకారముతో ఏకంతో రూ 1.5లక్షల సొంత నిదులు ఖర్చు చేసి తమ నాయకుడు బిసి ఎన్నికైన మం త్రిగా బాద్యతలు చేపట్టిన 12 రోజుల్లోనే శుద్ద జల కేంద్రానికి మోక్షం కల్పించి అదివారము గ్రామసు_లకు బిసి శుద్ద జల నీటి సరఫరా చేయించారు.

## మంత్రిని బీసీని కలిసిన కొలిమిగుండ్ల నాయకులు



**కొలిమిగుండ్ల, జూన్ 17, ప్రభాతవార్తః** కొలిమిగుండ్ల మండల పరిధిలోని కొలిమిగుండ్ల, ఇటిక్యాల తదితర గ్రామాల నుంచి సోమవారం రోడ్లు భవనాల శాఖ మంత్రి బీసీ జనార్థన్‌రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి వారికి కృతజ్ఞతలు తెలిపారు. మంత్రిని కలిసినవారిలో అందె రాము, ఇటిక్యాల శివారెడ్డి, కొప్పుల శివ, కరెంటు మదు, రాజా, కొండయ్య, మద్దిలేటి తదితర గ్రామాల నుండి టిడిపి నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఎంత ఎత్తుకు ఎదిగిన.. ఓదగడమే అయన మనసత్వం



**కోవెలకుంట్ల, జూన్ 17, ప్రభాతవార్త :** ఒక రాష్ట్రానికి అయన మంత్రి అయన తలుచుకుంటే కొండను కూడ చేతితో పట్టుకుని తెచ్చి అయన ముందు ఉంచుతారు. కాని పెద్దలు గురువులు, అంటే ఎంతో భక్తితో పూజించే పూజించే వారు ఎవరెస్టు శిఖములో ఉన్న కూడా వారు ఎంతో ఒదుగుతారో ఈయనను చూస్తే ఇట్లే అర్థము అవుతుంది. అలాంటి చిత్రము సాక్షాత్తు రోడ్డు భవనాల శాఖ మంత్రి బిసి జనార్ధరెడ్డి దంపతులను చూస్తే అర్థము అవుతుంది. పూర్తి వివరాలోకి వెల్లితే రాష్ట్ర రోడ్లు భవనాల శాఖా మంత్రిగా బనగానపల్లె యంయల్ఎ బిసి జనార్ధనరెడ్డి ఎంపిక కావడము జరిగింది. ఈయన ఇటీవల తన సొంత నియోజక వర్గమైన బనగానపల్లెకు రావడము జరిగింది. ఇందులో బాగంగా చాలా మంది నాయకులు ఉద్యోగులు, మండల స్థాయి నాయకులు అయనను కలిసి శుబాకాంక్షలు తెలిపి పారు ఇందులో బాగంగా సోమవారము అవుకు మండలానికి చెందిన ప్రముఖ తెలుగు దేశం సీనియర్ నాయకుడు పెద్దాయన సంగపట్నము పక్కిరారెడ్డి బిసికి శుబాకాంక్షలు చెప్పాడానికి బనగానపల్లెకు రావడము జరిగింది. దీనితో పక్కిరారెడ్డి బిసి ఇంటికి చేరుకోగనే రోడ్డు భవనాల శాఖ మంత్రి హోదాలో ఉన్న బిసి దంపతులు ఇద్దరు అయన కాళ్ల మీదపడి దండము పెట్టుకోవడము జరిగింది. ఇదే నండి ఎదిగేకొద్ది ఒదుగుతారంటే .ఈ పదానికి అర్థము ఇదే మరి